తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | సంపుటి: 2 | సంచిక: 234 | శుక్రవారం 17–01–2025 | పేజీలు: 08 | వెల: 5 | www.telanganamuchatlu.in

# మద్యం ధరల పెంపుపై సర్కార్ కీలక నిర్ణయం..

- మద్యం ధరలు పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది
- నాలుగేళ్లుగా మద్యం ధరలు పెంచకపోవడంతో కంపెనీలు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయి
- దీంతో ఆరు నెలల క్రితమే ఏర్పాటు చేసిన హైకోర్టు మాజీ న్యాయమూర్తి కమిటీ నివేదికను పరిశీలించి నిర్ణయం తీసుకోనుంది

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

మద్యం ధరలు పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. నాలుగేళ్లుగా మద్యం ధరలు పెంచకపోవడంతో కంపెనీలు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయి. దీంతో ఆరు నెలల క్రితమే ఏర్పాటు చేసిన హైకోర్టు మాజీ న్యాయమూర్తి కమిటీ నివేదికను పరిశీలించి నిర్ణయం తీసుకోనుంది.

మద్యం ధరల పెంపు రాష్ట్ర ప్రభుత్వానికి అనివార్యంగా కనబడుతోంది. గత ప్రభుత్వంలో మద్యం ధరలు పెంచారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మద్యం ధరలు పెంచలేదు. గడిచిన నాలుగేళ్లుగా మద్యం ధరలు పెంచలేదని ఇటీవల యునైటెడ్ బేవరేజస్ కంపెనీ లిమిటెడ్ ప్రభుత్వానికి లేఖ రాసింది. మద్యం ధరలు పెంచడంతో పాటు తమకు మద్యం విక్రయాలపై ఇచ్చే మార్జిన్



ను పెంచాలని లేఖలో స్పష్టం చేశారు. అయితే మద్యం ధరలు పెంచాలని కంపెనీల నుంచి విజ్ఞప్తులు వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యుల కమిటీని గడిచిన ఆరు

మిగతా 2లో

# ముగిసిన కేటీఆర్ విచారణ

- 7 గంటలు ప్రశ్నల వర్షం
- నిధుల బదలాయింపు, ఫెమా ఉల్లంఘనపై ఆరా
- ఏ2, ఏ3 స్టేట్మెంట్స్ ఆధారంగా దర్యాప్తు
- సొంత నిర్ణయాలు ఎందుకు? అంటూ క్వశ్చన్స్!
- లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. రేవంత్‌రెడ్డి సిద్ధమా?
- అవినీతి లేని కేసుకు రూ.కోట్లు ఖర్చు : కేటీఆర్ ఫైర్



**“ ఫార్ములా-ఈ రేస్ కేసులో మాజీ మంత్రి, కేటీఆర్ ఈడీ విచారణ దాదాపు 7 గంటలపాటు జరిగింది. ఫెమా నిబంధనలు ఎందుకు పాటించలేదని ఈడీ ఆరా తీసింది. స్టేట్‌మెంట్లు, కార్ రేసింగ్ పత్రాలను ముందు పెట్టి ప్రశ్నించింది. రేస్ ప్రొసీడింగ్స్ కానీ నగదు బదిలీ కానీ తన ప్రమేయం ఏమీ ఉండదని కేటీఆర్ విచారణలో చెప్పినట్టు సమాచారం. మౌఖిక ఆదేశాలు ఇవ్వడం వల్లే అధికారులు నగదు బదిలీ చేశారని స్టేట్మెంట్లు ఉన్నాయంటూ కేటీఆర్‌ని ఈడీ ప్రశ్నించింది. ఫెమా నిబంధన ఉల్లంఘనలపై కేటీఆర్ నోరు మెదపలేదని సమాచారం.**


**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

ఫార్ములా ఈ రేస్ వ్యవహారం అంతా తన ఆదేశాల ప్రకారమే జరిగిందని అప్పట్లో చెప్పిన కేటీఆర్. విచారణలో మాత్రం ప్లేటు పిరాయించినట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో ఎలాంటి పొరపాట్లు లేవని స్పష్టం చేశారు. ఏమైనా అవకతకలు ఉన్నట్లు సందేహాలుంటే అధికారులను అడిగి తెలుసుకోవాలంటూ విచారణలో ట్విస్ట్ ఇచ్చినట్లు సమాచారం. ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో నిబంధనల ఉల్లంఘన ఏదైనా ఉన్నట్లయితే అది అధికారులే చూసుకోవాలని, మంత్రిగా తనకు ఏంటి సంబంధం అని విచారణలో ఎదురు ప్రశ్నించినట్లు తెలిసింది. అంతేకాదు.. ఇటీవల కోర్టులో దాఖలు చేసిన రిప్లై అఫిడవిట్‌లో కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత తనకు అసలు ఎలాంటి అధికారాలు ఉండవని, అలాంటప్పుడు తాను అవకతవకలకు పాల్పడినట్లు ఎలా ఆరోపిస్తారని కేటీఆర్ లాజికల్ ఆన్సర్లు ఇచ్చినట్లు సమాచారం.

**ప్లేటు పిరాయించిన కేటీఆర్**

ఫార్ములా ఈ రేస్ వ్యవహారం అంతా తన ఆదేశాల ప్రకారమే జరిగిందని అప్పట్లో చెప్పిన కేటీఆర్. విచారణలో మాత్రం ప్లేటు పిరాయించినట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో ఎలాంటి పొరపాట్లు లేవని స్పష్టం చేశారు. ఏమైనా అవకతకలు ఉన్నట్లు సందేహాలుంటే అధికారులను అడిగి తెలుసుకోవాలంటూ విచారణలో ట్విస్ట్ ఇచ్చినట్లు సమాచారం. ఫార్ములా

మిగతా 2లో




## అఫ్జల్‌గంజ్‌లో బీదర్ దొంగల ముఠా కాల్పులు

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

అఫ్జల్‌గంజ్‌లో బీదర్ దొంగల ముఠా కాల్పుల ఘటన కలకలం రేపింది. దొంగల ముఠాను పట్టుకునేందుకు బీదర్ పోలీసులు హైదరాబాద్ వచ్చారు. అఫ్జల్‌గంజ్‌లో పోలీసులను చూసిన దొంగల ముఠా సభ్యులు తప్పించుకునే ప్రయత్నంలో కాల్పులు జరిపారు. అనంతరం ట్రావెల్స్ కార్యాలయంలోకి వెళ్లిన దుండగులు... ట్రావెల్స్ మేనేజర్‌పైనా

మిగతా 2లో



## సెక్షన్–3 ప్రకారమే.. కృష్ణా జలాల పునఃపంపిణీ!

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

అందుబాటులో ఉన్న కృష్ణా జలాలు మొత్తం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య పునఃపంపిణీకి మార్గం ఏర్పడింది. అలాగే తెలంగాణ కోరుతున్న విధంగా ఇప్పటికే వాడకంలో ఉన్న ప్రాజెక్టులతో పాటు

మిగతా 3లో

## బస్తర్ రీజియన్‌లో ఎన్‌కౌంటర్..

**17 మంది నక్సల్స్ హతం..!**

**ఛత్తీస్‌గఢ్,తెలంగాణ ముచ్చట్లు:**

ఛత్తీస్‌గఢ్‌లోని దక్షిణ బస్తర్ ప్రాంతంలో గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 17 మంది నక్సలైట్లు హతమయ్యారు. బీజాపూర్ జిల్లా ఊసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పూజారీ కాంకేర్, మారేడుబాక ప్రాంత అడవుల్లో ఉదయం తొమ్మిది గంటల నుంచి ఇరుపక్షాల మధ్య కాల్పులు జరుగుతున్నాయి. ఈ నెలలో ఇది రెండో ఎన్‌కౌంటర్. మూడు జిల్లాలకు చెందిన డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), ఐదు బెటాలియన్ల సీఆర్పీఎఫ్, కోబ్రా, సీఆర్పీఎఫ్ 229వ బెటాలియన్ బలగాలు నక్సల్స్ ఉన్న ప్రాంతాన్ని చుట్టుముట్టి కాల్పులు జరిపాయి.



ఇదే జిల్లాలో ఈ నెల 12న జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళా నక్సల్స్‌తోపాటు ఐదుగురు నక్సలైట్లు మరణించారు.

# ఉపాధి హామీ కూలీలకు తీపికబురు..

- రూ.300 కోట్లు విడుదల చేసిన సర్కార్
- పంచాయతీరాజ్ శాఖలో పెండింగ్ బిల్లుల చెల్లింపులు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు బిల్లుల క్లియరెన్స్
- దశలవారీగా కొనసాగుతున్న ప్రక్రియ

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

పంచాయతీరాజ్ శాఖలో పెండింగ్ బిల్లుల చెల్లింపులు ప్రారంభమయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు బిల్లుల క్లియరెన్స్ ప్రక్రియ దశలవారీగా కొనసాగుతోంది. ఈ క్రమంలో గురువారం తొలి దశలో ఆర్థిక శాఖ ద్వారా రూ.446 కోట్లను విడుదల చేశారు. ఈ మొత్తంలో నుంచి ఉపాధి హామీ పథకానికి సంబంధించిన బిల్లులకు రూ.300 కోట్లను, పారిశుద్ధ్య కార్మికుల వేతనాల కోసం రూ.146 కోట్లను విడుదల చేశారు. ఉపాధి హామీ పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపులు ప్రారంభమవడంతో గ్రామీణ ప్రాంతాల్లో నూతన ఉత్సాహం నెలకొంది. గ్రామాల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల నవంబర్ నెల వేతనాలు ఈ నిధులతో పూర్తిగా చెల్లించబడతాయని ప్రభుత్వం వెల్లడించింది. డిసెంబర్ నెల వేతనాలకు సంబంధించి కూడా త్వరలోనే నిధులను

మిగతా 2లో





## తాత అడుగుజాడల్లో హిమాన్షు రావు..

- వ్యవసాయ క్షేత్రంలో ఏం చేశాడో తెలుసా..?

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ఉద్యమ రథసారథి, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. ఎందరికో ఆదర్శం. అటు ఉద్యమ

మిగతా 2లో

## బాంద్రా లో సెలబ్రిటీలు లు భద్రమేనా..?

- దేశ ఆర్థిక రాజధాని లో రక్షణ కరువు
- ముంబై బాంద్రాలో పెరుగుతున్న నేరాలు
- ప్రముఖులే టార్గెట్గా రెచ్చిపోతున్న దుండగులు
- గతంలో బాబా సిద్ధిఖీ హత్య..
- ఇటీవల సల్మాన్ ఖాన్ ఇంటిముందు కాల్పుల కలకలం
- తాజాగా సైఫ్ అలీ ఖాన్ పై కత్తిపోట్లు...

**ముంబై,తెలంగాణ ముచ్చట్లు:**

ముంబైలోని బాంద్రా నివాసంలో బాలీవుడ్ హీరో సైఫ్ అలీ ఖాన్పై దాడి జరగడం దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారింది. అయితే ప్రస్తుతం ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.. ఇక బాంద్రాలో జరుగుతున్న పరిణామాలు ఇప్పుడు తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. సల్మాన్ ఖాన్ ఇంటి ముందు కాల్పులు..



ఆయనను చంపేస్తామని బెదిరింపులు రావడం... ఆ తర్వాత బాబా సిద్ధిఖీ హత్యతో తీవ్ర సంచలన పరిణామాలు చోటు చేసుకోగా... తాజాగా అదే బాంద్రాలోని సైఫ్ నివాసంలో ఆయనపై దాడి జరగడంతో

మిగతా 2లో

# హాస్టల్ జీవితం అద్భుతంగా ఉంటుంది..

- నేను కూడా 10th క్లాస్ వరకు చదువుకున్నా
- మంత్రి సీతక్క

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

విద్యకు మా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతనిస్తుందని పీఆర్, ఆర్డీ శాఖ మంత్రి సీతక్క గురువారం అన్నారు. గురువారం గురుకులాల ప్రిన్సిపాల్స్, సిబ్బందితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గురుకులాల ప్రిన్సిపాల్స్, సిబ్బందితో కావడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి విద్యా ఏడాది ఇలాంటి సమావేశాలను నిర్వహించాలని నిర్ణయించామన్నారు. గురుకులాల్లో పదేళ్లుగా పాతుకుపోయిన సమస్యలను పరిష్కరించేందుకు పనిచేస్తున్నామని మంత్రి తెలిపారు. పిల్లల ఈ దేశ భవిష్యత్తు.. వారి భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదిలోనే నిర్మితమవుతుందని దేశ మొదటి ప్రధాని నెహ్రూ చెప్పారన్నారు. ఆ భవిష్యత్తు టీచర్లు, ప్రిన్సిపల్స్ మీద ఉందన్నారు. కొందరు వ్యక్తిగత స్వార్థంతో గురుకులాల మీద దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తాము అధికారంలో ఉన్న



ప్పుడే గురుకులాలు గొప్పగా ఉన్నట్టు భ్రమలు కల్పిస్తున్నారని ఎద్దేవా చేశారు.

హాస్టల్ జీవితం చాలా అద్భుతమని.. నేను ములుగులో ఎస్టీ గర్ల్స్ హాస్టల్లో నాలుగు నుంచి పదో తరగతి వరకు చదువుకున్నాని తెలిపారు. నేను నిత్య విద్యార్థిని.. ఎల్ఎల్ఎం, పీహెచ్డీ పూర్తి చేశానని

మిగతా 2లో

# లిక్కర్ పార్ట్‌నర్‌ను ఓడిస్తాం

- మద్యం కేసులో అసలు భాగస్వామి ఆప్..
- ఢిల్లీలో ఆప్‌ను బొందపెడతాం: సీఎం రేవంత్

**ఢిల్లీ,తెలంగాణ ముచ్చట్లు:**

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో భాగస్వామిగా ఉన్న బీఆర్ఎస్‌ను తెలంగాణలో ఓడించామని.. ఇదే కేసులో అసలు పార్ట్ నర్ ఆప్ ను కూడా సాగనంపుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రాష్ట్ర సంపదను దోచుకున్నదని, భారీ అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. అందుకే ఆ పార్టీ నేతలను కేసులు వెంటాడుతున్నాయన్నారు. ఢిల్లీలో సైతం లిక్కర్ పాలసీ మాటున ఆమ్ ఆద్మీ పార్టీ ఖజానాకు తూట్లు పొడిచి రాజకీయ అవసరాలకు వాడుకున్నదని, ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అవినీతిని అడ్డుకుంటే ఆ నిధులతో పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి మంచి చేయవచ్చునని, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అదే చేసిందని గుర్తుచేశారు. ఢిల్లీలో




సైతం కాంగ్రెస్ ఇకపైన అదే చేస్తుందని, ఈసారి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రధానిగా ఉన్న మోడీ పదేండ్ల కాలంలో కార్పొరేట్ కంపెనీలకు రూ. 16 లక్షల కోట్ల మేర మాఫీ చేశారని, తాము ఇప్పుడు దావోస్ సమ్మిట్‌కు వెళ్తున్నామని, పర్యటన ముగిసిన తర్వాత ఎన్ని కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామో ప్రజలకు వివరిస్తామన్నారు.

**ఆప్, బీజేపీ ఒక్కటే..**

ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ, కేంద్రంలో పవర్‌లో ఉన్న బీజేపీ రాజకీయంగా వేర్వేరు పార్టీలైనా ఆ రెండూ ఒక్కటేనని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ ఆరోపించారు. హామీల అమలులో ఢిల్లీ ముఖ్యమంత్రిగా అరవింద్ కేజ్రీవాల్, దేశ ప్రధానిగా మోడీ ఫెయిల్ అయ్యారని అన్నారు. రానున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించిన సీఎం రేవంత్.. అక్కడ అధికారంలోకి వస్తే రూ. 500కే వంట గ్యాస్ సిలిండర్‌ను ఇస్తామని, ప్రతి నెలా 300 యూనిట్ల మేర విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేస్తామని హామీలను రిలీజ్ చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఏడాదిలోనే అమలు చేశామని, దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఒకేసారి రూ. 21 వేల కోట్ల మేర రైతు రుణమాఫీని సక్సెస్‌ఫుల్‌గా అమలు చేశామని గుర్తుచేశారు. ఢిల్లీలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హామీలన్నింటినీ అమలు చేస్తుందని భరోసా కల్పించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. పై రెండు హామీలను గురువారం మీడియా సమావేశం ద్వారా వెల్లడించారు.

**ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటాం**

మాట ఇస్తే దానికి కట్టుబడి ఉండడం కాంగ్రెస్ పార్టీ లక్షణమని, అందుకే తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తామని హామీ ఇచ్చి దాన్ని అమలులోకి తెచ్చిందని, ఏపీలో పార్టీ మొత్తానికి తుడిచిపెట్టుకుపోయినా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చిందని సీఎం రేవంత్ గుర్తుచేశారు. రెండు రాష్ట్రాల్లో పార్టీకి నష్టం జరిగినా వెనకడుగు వేయలేదన్నారు. ఢిల్లీ రాష్ట్రంలో అభివృద్ధి మొత్తం షీలా దీక్షిత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే జరిగిందని, మెట్రో రైల్ లాంటి సౌకర్యాలన్నీ ఆమె

మిగతా 2లో

# మద్యం ధరల పెంపుపై సర్కార్ కీలక నిర్ణయం..

మొదటి పేజీ తరువాయి

నెలల క్రితమే ఏర్పాటు చేసింది. ఈ కమిటీ జూలై 18న తొలిసారి సమావేశమైంది. జూలై 25లోగా మద్యం కంపెనీలు సరఫరాకు ధరలు కోట్ చేయాలని సర్క్యులర్ జారీ చేసింది. అదేనెల 26న సీల్డ్ కవర్లు తెరిచి కంపెనీలు కోట్ చేసిన ధరలను చూసింది. 91 కంపెనీలు మద్యం సరఫరాకు ముందుకు వచ్చాయని, బీరు, బ్రాందీ, విస్కీ, రమ్, వైన్, విదేశీ మద్యం సహా మొత్తం 1032 బ్రాండ్లుకు ధర కోట్ చేశాయని ప్రభుత్వం ప్రకటించింది. వీటిలో అత్యంత ప్రజాదరణ కలిగిన బీర్ల కంపెనీతో పాటు సోమ్ డిస్టిలరీ, కర్ణాటక, గోవా, మహారాష్ట్ర కంపెనీలు, హైదరాబాద్ లోకల్ కంపెనీలు కూడా ఉన్నాయి.

మద్యం మార్కెట్‌లో దాదాపు 60 శాతం వాటా ఉన్న యూబీ బీర్ల కంపెనీ తమకు ప్రస్తుతం చెల్లిస్తున్న బేసిక్ ధర మీద కనీసం 33 శాతం అదనపు ధర చెల్లించాలని కోట్ చేసింది. ఈ కంపెనీ డిమాండ్‌నే ఇతర కంపెనీలు అనుసరిస్తున్నాయి. ధర పెంచాలని మద్యం కంపెనీలు కోరడం, ప్రభుత్వం తిరస్కరించటం తరచుగా జరుగుతూ ఉంటుంది. 2023లో కూడా మద్యం కంపెనీలు బేసిక్ ధర పెంచాలని కోరగా అప్పటి ప్రభుత్వం తిరస్కరించింది. కానీ ఇప్పుడు మద్యం ధరలు పెంచడానికే కాంగ్రెస్ ప్రభుత్వం మొగ్గుచూపున్నట్టు సమాచారం. ఇప్పటికే ధరల



పెంపునకు సంబంధించి 10 రూపాయల నుంచి 20 రూపాయల వరకు పెంచే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. ఆ దిశగా చర్చలు ఫలించే అవకాశం ఉన్నట్టుగా సమాచారం. మిగతా రాష్ట్రాలతో పోలిస్తే మనరాష్ట్రంలో బీర్ల ధరలు తక్కువగా ఉన్న నేపథ్యంలో కచ్చితంగా ధరలు పెంచాలని ఎక్సైజ్ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు సమాచారం. మిగతా రాష్ట్రాల్లో ఉన్న ధరల పట్టికను మన దగ్గర ఉన్న ధరల పట్టికలకు సంబంధించిన వివరాలను ప్రభుత్వం ముందు ఉంచినట్టుగా తెలిసింది. అయితే తెలంగాణ చుట్టు పక్కల రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో మద్యం ధరలు పెంచారు. ఆ రాష్ట్రాలతో పోల్చితే తెలంగాణలోనే మద్యం ధరలు తక్కువగా ఉన్నాయని ఆబ్కారీ శాఖ ఉన్నతాధికారులు అంటున్నారు. దింతో ఆయా మద్యం కంపెనీల నుంచి ప్రభుత్వం పై ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. ఈనేపథ్యంలోనే మద్యం ధరలు పెంచేందుకు ఆబ్కారీ శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం రాష్ట్రంలో ప్రముఖ కంపెనీల బీర్ల కొరత ఉన్నట్లు వైన్ షాపు యజమానులు చెబుతున్నారు. అయితే కింగ్ ఫిషర్ బీర్ల కొరతను అధిగమించేలా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని ఎక్సైజ్ శాఖ భావిస్తోంది. అందులో భాగంగా మిగతా 5 బీర్ల కంపెనీలతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతోంది. ఈ నేపథ్యంలోనే యునైటెడ్ బ్రేవరేస్ లిమిటెడ్ ఉత్పత్తి చేసే కింగ్‌ఫిషర్, కింగ్‌ఫిషర్ స్ట్రాంగ్, కింగ్‌ఫిషర్ అల్ట్రా, కింగ్‌ఫిషర్ అల్ట్రా మ్యాక్స్‌లు మినహా మిగతా బీర్లను డిపోల్లో అందుబాటులో ఉంచాలని ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు బ్రేవరేజెస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతోపాటు కింగ్ ఫిషర్ బీర్లు రెండు వారాలకు మాత్రమే సరిపడా నిల్వలు ఉండడంతో వాటిని జాగ్రత్తగా మద్యం షాపులకు కేటాయించాలని, ఒక్క షాపుకే అన్ని కాటన్‌లను పంపించకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని షాపులకు వాటిని సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు సూచించినట్టుగా తెలిసింది. అంతలోపే ఈ సమస్య సద్దుమణిగే అవకాశం ఉండడంతో ఆ దిశగా చర్యలు చేపట్టాలని ఎక్సైజ్ భావిస్తోంది. కింగ్ ఫిషర్ బీర్లు సరఫరాను నిలిపివేస్తున్నట్లు 10 రోజుల క్రితమే యూబీఎల్ కంపెనీ ప్రకటించింది. ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు రాకపోవటం, ధరలు పెంచాలన్న కంపెనీ నిర్ణయానికి ప్రభుత్వం అంగీకరించకపోవటంతో బీర్ల సరఫరాపై సందిగ్ధం నెలకొంది.



## ముగిసిన కేటీఆర్ విచారణ

మొదటి పేజీ తరువాయి

ఈ రేస్ వ్యవహారంలో నిబంధనల ఉల్లంఘన ఏదైనా ఉన్నట్లయితే అది అధికారులే చూసుకోవాలని, మంత్రిగా తనకు ఏంటి సంబంధం అని విచారణలో ఎదురు ప్రశ్నించినట్లు తెలిసింది. అంతేకాదు.. ఇటీవల కోర్టులో దాఖలు చేసిన రిప్లై అఫిడవిట్‌లో కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత తనకు అసలు ఎలాంటి అధికారాలు ఉండవని, అలాంటప్పుడు తాను అవకతవకలకు పాల్పడినట్లు ఎలా ఆరోపిస్తారని కేటీఆర్ లాజికల్ ఆన్సర్లు ఇచ్చినట్లు సమాచారం.

**ఇంకా విచారణ ముగియలేదా?**

ఇదే కేసుపై కొద్ది రోజుల కిందట ఏసీబీ సుమారు ఎనిమిది గంటలపాటు విచారించింది. అప్పుడు కూడా కేటీఆర్ ఇదే విషయాన్ని స్పష్టం చేసినట్లు తెలిసింది. తాజాగా జరిగిన ఈడీ విచారణకు కూడా తమ న్యాయవాదులను అనుమతించాలని కేటీఆర్ కోరారు. ఇందుకు ఈడీ నిరాకరించడంతో కేటీఆర్ మాత్రమే విచారణలో పాల్గొన్నారు. అయితే, విచారణ ఇంకా ఉందా.. లేదా అరెస్టుకు రంగం సిద్ధం చేస్తున్నారా అనే అంశాలపై ఇంకా స్పష్టత రావల్సి ఉంది. అయితే, విచారణ తర్వాత బయటకు వచ్చిన కేటీఆర్.. గాంభీర్యాన్ని ప్రదర్శించారు. తాను లైడిటెక్టర్ టెస్టుకు కూడా సిద్ధమంటూ ప్రభుత్వానికి సవాలు విసిరారు. అయితే, ఈ కేసు నుంచి కేటీఆర్ అంత సులభంగా తప్పించుకోలేరని తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసుపై ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్‌ల నుంచి ఈడీ, ఏసీబీ అధికారులు కీలక సమాచారాన్ని రాబట్టినట్లు తెలిసింది. మంత్రి ఆదేశాల మేరకే తాము నడుచుకున్నట్లు స్టేట్‌మెంట్లో చెప్పారట. ఈ నేపథ్యంలో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. కేటీఆర్ కోరుకున్నట్లే.. అరెస్టు అవుతారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



## హాస్టల్ జీవితం అద్భుతంగా ఉంటుంది..

మొదటి పేజీ తరువాయి

చెప్పారు. మరో పీజీ కోర్సు చేసేందుకు సిద్ధమవుతున్నాని చెప్పారు. హాస్టల్ జీవితం ఆనందదాయకమైందని, హాస్టల్లో అందించే పుడ్ సొంత కుటుంబాన్ని గుర్తు చేయాలన్నారు. విద్యార్థులను సంరక్షించేందుకు ప్రభుత్వం నుంచి మీరు వేతనాలు అందుకుంటున్నారని తెలిపారు. పిల్లలను ప్రయోజకులను చేయడం మీ మీద ఉంది.పరీక్షల్లో మంచి ఫలితాలను ఇవ్వగలిగారన్నారు. కొన్ని చోట్ల కలుషిత ఆహార ఘటనలు వెలుగుచూస్తున్నాయని, కొన్ని స్వార్థ రాజకీయ శక్తులు దురదృష్టకర ఘటనల మీద రాజకీయం చేస్తున్నాయన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా తప్పులు సోషల్ మీడియాలో పెట్టి విష ప్రచారం చేస్తున్నారన్నారు. మెస్ చార్జీలను పెంచామనిర గుర్తు చేశారు. మెను ను పక్కాగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. మా ప్రభుత్వం టీచర్ ఫ్రెండ్లీ ప్రభుత్వమని తెలిపారు. అత్యున్నత విద్యా వ్యవస్థను పెంపొందించేలా చర్యలు తీసుకున్నామని మంత్రి తెలిపారు.

విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు.మీరు విద్యను పంచడం ద్వారా లక్షలమంది ప్రయోజకులై ఈ దేశ నిర్మాణంలో భాగం పంచుకుంటారన్నారు. ఏఎస్ లు గురుకులాల్లో నిద్ర చేసేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు.పేరెంట్స్ తర్వాత ప్రిన్సిపాల్స్ పిల్లల బాధ్యత తీసుకోవాలన్నారు. మానవత్వాన్ని మేలవించి బోధిస్తే విద్యార్థులు సక్సెస్ అవుతారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనకు విద్యా హక్కును ప్రసాదించారన్నారు. బయట లక్షలు పెట్టిన కొనలేని విద్యను గురుకులాల్లో మన ప్రభుత్వ అందిస్తుంది.మీ విద్యార్థుల విజయాలే మీ పని తీరుకు అద్దం పడుతుంది . టీచర్ల ప్రభావం విద్యార్థుల మీద అధికంగా ఉంటుందన్నారు. హాస్టల్లో చదివి ఎదిగిన బిడ్డనైనందున గురుకుల హాస్టల్ లపై నాకు ప్రత్యేక మమకారం ఉందన్నారు.సీఎం ఆదేశానుసారం హాస్టలను సందర్శిస్తున్నాను .ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న టీచర్ల బదిలీలు పదోన్నతులు పూర్తి చేశామని తెలిపారు. సకాలంలో జీతాలు చెల్లిస్తున్నామన్నారు. చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా టీచర్స్ డే గా ప్రకటించి మహిళా టీచర్ల గౌరవాన్ని పెంచాము. మహిళా టీచర్ల విజ్ఞప్తిని సీఎం గారికి నివేదిస్తే.. వెను వెంటనే జీవో జారీ చేశారని గుర్తు చేశారు.

గురుకుల టీచర్లు, ప్రిన్సిపల్ల ఒత్తిడి నాకు తెలుసు: మంత్రి సీతక్కగురుకులాల టీచర్లు, ప్రిన్సిపల్స్ ఒత్తిడి తనకు తెలుసునని మంత్రి సీతక్క అన్నారు. రాజకీయ కారణాలతో చేయని తప్పులకు బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. దండనతో కాకుండా ఆప్యాయతగ పిల్లలతో మెలగాలి పేదింటి బిడ్డలను విజయపథంలో నిలపాల్సిన బాధ్యత మీదేనని తెలిపారు. డాక్టర్ అంబేద్కర్ అవమానాలను అధిగమించి ఐకాన్ అఫ్ నాలెడ్జిగా ఎదిగారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో మన వ్యక్తిత్వాన్ని హననం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. టీచర్లతో విద్యార్థుల కాళ్లు మొక్కించడం ఏం సంస్కృతి . ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు ఉపాధ్యాయులు అంతా ఏకమై ఖండించాలన్నారు.

**కలుషిత ఆహార ఘటనలపై ప్రభుత్వ సీరియస్**

కలుషిత ఆహారఘనటలపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందని అన్ని కోణాల్లో దర్యాప్తు జరుగుతోందన్నారు. ప్రభుత్వంలో టీచర్లు కూడా భాగస్వాములేన్నారు. జ్ఞానం అనేది తరగని గని తెలిసింది కొంతేనని, తెల్సుకోవాల్సింది ఎంతో ఉందన్నారు. విద్యార్థులను వజ్రాలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత టీచర్లదేన్నారు. .గురుకులల్లో పారిశుద్ధ్య నిర్వహణ బాగుండాలన్నారు. ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు పిల్లల జీవితాలతో చెలగాటలొద్దన్నారు. అనంతరం సంక్షేమ గురుకుల పాఠశాలల ప్రిన్సిపల్స్ అసోసియేషన్ క్యాలెండర్ ను మంత్రి సీతక్క విడుదల చేశారు. మంత్రి సీతక్కను గురుకులాల సిబ్బంది శాలువాతో సన్మానించారు.

## ఉపాధి హామీ కూలీలకు తీపికబురు..

మొదటి పేజీ తరువాయి

విడుదల చేయనున్నట్లు సమాచారం. అందుబాటులో ఉన్న కుబేర్ సిస్టమ్ ద్వారా కార్మికుల వేతనాలను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు.గ్రామ పంచాయతీలకు బిల్లుల చెల్లింపులతో పారిశుద్ధ్య కార్మికుల వేతనాల విషయంలో ఉత్కంఠ తొలగిపోనుందని భావిస్తున్నారు. దీంతో సుమారు 95,000 మంది కార్మికుల వేతనాలు త్వరితగతిన జమ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు.ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి రెండు నెలల సమయం మాత్రమే మిగిలి ఉండటంతో, ప్రభుత్వ బడ్జెట్ పూర్తిస్థాయిలో వినియోగించేందుకు చర్యలు వేగవంతం చేశారు. బిల్లుల చెల్లింపులు త్వరితగతిన ప్రారంభం కావడంతో సర్పంచ్‌లు, పారిశుద్ధ్య కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం వారి ఇబ్బందులను అర్థం చేసుకుని తీసుకున్న ఈ



నిర్ణయం గ్రామీణ ప్రాంతాల్లో విజయవంతమైన పాలనకు మరో అంకురం వేస్తుందని పంచాయతీ రాజ్ శాఖ అధికారి ఒకరు పేర్కొన్నారు.



## తాత అడుగుజాడల్లో హిమాన్షు రావు..

మొదటి పేజీ తరువాయి

సమయంలోనూ, ఇటు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ.. వ్యవసాయంపై తనకున్న మక్కువను ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదు. బిజీ షెడ్యూల్‌లోనూ వ్యవసాయంపై దృష్టి సారించేవారు కేసీఆర్. అంతేకాదు.. ఈ రాష్ట్రం పచ్చదనంతో కళకళలాడనే ఉద్దేశంతో హరితహారం వంటి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాన్ని చేపట్టి.. హరిత విజయం సాధించారు. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా ఎక్కడా చూసినా భూమికి ఆకుపచ్చ రంగేసినట్టు.. ఈ రాష్ట్రాన్ని తయారు చేశారు కేసీఆర్. ప్రతి ఏడాది కొన్ని కోట్ల మొక్కలు నాటి హరిత సంపదను సృష్టించారు. ఇప్పుడు కేసీఆర్ అడుగుజాడల్లో ఆయన మనువడు కల్వకుంట్ల హిమాన్షు రావు నడుస్తున్నాడు. తీరిక సమయంలో తన తాతయ్యతో వ్యవసాయ క్షేత్రంలో హిమాన్షురావు గడుపుతూ.. రైతన్నలా కష్టపడుతున్నాడు. పార చేతబట్టి.. అన్నదాతల మారిపోయాడు. చెమటోడ్చి వ్యవసాయ పనుల్లో నిమగ్నమైపోయాడు. మనువడు పడుతున్న కష్టాన్ని చూసి కేసీఆర్ కూడా మురిసిపోయారు.ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో హిమాన్షు రావు తన తాత సూచనలతో తానే స్వయంగా పారతో మట్టి తీసి, ఓ చెట్టును నాటాడు. ఆ చెట్టు చుట్టూ ఎరువును కూడా పోసి మళ్లీ పారతో మట్టిని కప్పాడు. ఆ వీడియోను తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేసిన హిమాన్షు.. ఓ సందేశం ఇచ్చాడు. ఉత్తముల నుంచి నేర్చుకోవడం అని రాసుకొచ్చాడు. వాతావరణ మార్పుల ప్రభావాలను తగ్గించడానికి అడవుల పెంపకం చాలా అవసరం అని పేర్కొన్నాడు. మన సహజ వనరులను రక్షించడం, సంరక్షించడం మన బాధ్యత అని హిమాన్షు రావు మేసేజ్ ఇచ్చాడు.




## లిక్కర్ పార్ట్‌నర్‌ను ఓడిస్తాం

మొదటి పేజీ తరువాయి

హయాంలో ఉనికిలోకి వచ్చినవేనని గుర్తుచేశారు. ఇప్పుడు ఢిల్లీలో అడుగు పెట్టాలంటేనే ప్రజలు భయపడుతున్నారని, కాలుష్యంతో రోగాలబారిన పడుతున్నారని పేర్కొన్నారు. ఢిల్లీ సీఎంగా కేజ్రీవాల్, దేశ ప్రధానిగా మోడీ ఢిల్లీ నగరానికి ఒరగబెట్టిందేమీ లేదన్నారు. ఇద్దరూ కలిసి ఢిల్లీ నగరాన్ని నాశనం చేశారని, అందుకే వీరిద్దరూ వేర్వేరు కాదని, ఒక్కటేనని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు.

**ఢిల్లీని బాగు చేయడం కాంగ్రెస్ తోనే సాధ్యం**

ఢిల్లీని మళ్లీ బాగుచేయాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిందేనని అన్నారు. భారత్ జోడో యాత్ర సమయంలో, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు గ్యారంటీల హామీలను ఇచ్చామని, వాటిని విజయవంతంగా అమలు చేసి ప్రజలకు ఫలాలు అందిస్తున్నామని గుర్తుచేశారు. ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కూడా అలాంటి హామీలనే ఇస్తున్నామని, ఈసారి ఇక్కడి ఓటర్లు కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. దేశంలో నిరుద్యోగం అతిపెద్ద సమస్యగా మారిందని, ప్రతి ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని మోడీ ఇచ్చిన హామీ ప్రకారం 11 సంవత్సరాల్లో 22 కోట్ల ఉద్యోగాలు రావాల్సి ఉన్నదని, కానీ ఆయన ఇచ్చింది కేవలం ఏడు లక్షలేనని సీఎం రేవంత్ పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొదటి ఏడాదిలోనే 51 వేలకు పైగా ఉద్యోగాలను ఇచ్చామని గుర్తుచేశారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ. 500కే వంట గ్యాస్ సిలిండర్, ప్రతి నెలా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని గుర్తుచేశారు.

**లిక్కర్ పార్ట్నర్‌ను ఓడిస్తాం : సీఎం రేవంత్**

దేశంలో సంచలనంగా మారిన ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో భాగస్వామిగా ఉన్న బీఆర్ఎస్‌ను తెలంగాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించామని పేర్కొన్న సీఎం రేవంత్.. ఈ కేసులో అసలు పార్టనర్‌గా ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీని కూడా కాంగ్రెస్ ఓడిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రాష్ట్ర సంపదను దోచుకున్నదని, భారీ అవినీతికి పాల్పడిన ఆ పార్టీ నేతలను కేసులు వెంటాడుతున్నాయన్నారు. ఢిల్లీలో సైతం లిక్కర్ పాలసీ మాటున ఆమ్ ఆద్మీ పార్టీ ఖజానాకు తూట్లు పొడిచి రాజకీయ అవసరాలకు వాడుకున్నదని, ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అవినీతిని అడ్డుకుంటే ఆ నిధులతో పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి మంచి చేయవచ్చునని, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అదే చేసిందని గుర్తుచేశారు. ఢిల్లీలో సైతం కాంగ్రెస్ ఇకపైన అదే చేస్తుందని, ఈసారి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రధానిగా ఉన్న మోడీ పదేండ్ల కాలంలో కార్పొరేట్ కంపెనీలకు రూ. 16 లక్షల కోట్ల మేర మాఫీ చేశారని, తాము ఇప్పుడు దావోస్ సమ్మిట్‌కు వెళ్తున్నామని, పర్యటన ముగిసిన తర్వాత ఎన్ని కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామో ప్రజలకు వివరిస్తామన్నారు.


## అఫ్జల్‌గంజ్‌లో బీదర్ దొంగల ముఠా కాల్పులు

మొదటి పేజీ తరువాయి

కాల్పులు జరిపారు. ఘటన తర్వాత దొంగల ముఠాలోని ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. ఈస్ట్ జోన్ డీసీపీ ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు.

**నిందితులు కాల్పులకు తెగబడ్డారిలా..**

“మధ్యాహ్నం ఇద్దరు వ్యక్తులు వచ్చి రోషన్ ట్రావెల్స్‌లో రాయ్‌పూర్‌కు 3 టికెట్లు బుక్ చేశారు. తిరిగి సాయంత్రం 7గంటలకు ట్రావెల్ కార్యాలయానికి వచ్చారు. అక్కడి నుంచి వారిని మినీ బస్సులు ఆగే ప్రాంతానికి తరలించేందుకు సిద్ధమయ్యాం. మినీ బస్సులో మా సిబ్బంది అనుమానాస్పదంగా ఉన్న బ్యాగులు తనిఖీ చేశారు. అదే క్రమంలో రాయ్‌పూర్‌కు వెళ్తున్న వారి బ్యాగేజీలను కూడా తనిఖీ చేస్తుండగా.. వారు మా సిబ్బందికి బ్యాగులో నుంచి నోట్ల కట్టలు ఇవ్వడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో అదే మినీ బస్సులో ఉన్న కర్ణాటక పోలీసులు.. తాము పోలీసులమని మా సిబ్బందికి చెప్పారు. ఈ క్రమంలో ఆ ముగ్గురూ బ్యాగులో నుంచి తుపాకీ తీసి కాల్పులు జరపడంతో మా మేనేజర్ జహంగీర్‌కు పొత్తికడుపుతో పాటు కాలికి గాయాలయ్యాయి. కాల్పులు జరిపిన ముగ్గురూ పరారయ్యారు. వారి చేతిలో బ్యాగ్‌లు ఉన్నాయి. తీవ్రంగా గాయపడిన మేనేజర్‌ను ఆసుపత్రికి తరలించాం” అని ప్రత్యక్ష సాక్షి అహ్మద్ తెలిపారు.



**ఉదయం బీదర్‌లో భారీ దోపిడీ.. సాయంత్రం హైదరాబాద్‌లో ప్రత్యక్షం..**

కర్ణాటకలోని బీదర్‌లో పట్టపగలే దోపిడీ దొంగలు రెచ్చిపోయారు. నగరం నడిబొడ్డున శివాజీ చౌక్‌లోని ఓ ఏటీఎం కేంద్రంలో డబ్బులు పెట్టేందుకు వచ్చిన సిబ్బందిపై కాల్పులకు పాల్పడ్డారు. ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో భద్రతా సిబ్బంది ఒకరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరో వ్యక్తి ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. దుండగులు ఏటీఎం సొమ్మును చేజిక్కించుకుని ద్విచక్ర వాహనంపై అక్కడి నుంచి పారిపోయారు. దొంగలు అఫ్జల్‌గంజ్‌లో ఉన్నట్టు తెలుసుకున్న బీదర్ పోలీసులు వారిని పట్టుకునేందుకు హైదరాబాద్‌రాగా.. నిందితులు కాల్పులకు తెగబడ్డారు.

## బాంద్రా లో సెలబ్రిటీలు లు భద్రమేనా..?

మొదటి పేజీ తరువాయి

భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దేశ ఆర్థిక రాజధాని ముంబైలోని బాంద్రా ప్రాంతం అంటే.. అక్కడ చాలా పెద్ద పెద్ద సెలబ్రిటీలు నివసిస్తూ ఉంటారు. అయితే సెలబ్రిటీల నివాసాలు అంటే హై సెక్యూరిటీ ఉంటుంది. అక్కడ నిఘా, బందోబస్తు కూడా పటిష్ఠంగానే ఉంటుంది. కానీ బాంద్రాలో కొన్ని రోజులుగా జరుగుతున్న పరిణామాలు.. సెలబ్రిటీలకు తీవ్ర ఆందోళనకరంగా మారుతున్నాయి. ఎన్సీపీ నేత, మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీని అతి దారుణంగా నడిరోడ్డుపై హత్య చేయడం.. బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ ఇంటి ముందు కాల్పులు, బెదిరింపులు.. తాజాగా సైఫ్ అలీ ఖాన్ ఇంట్లోకి అగంతకుడు చొరబడి ఆయనపై తీవ్రంగా దాడి చేయడంతో ఇప్పుడు బాంద్రా పేరు మారుమోగిపోతోంది.వరుస ఘటనలతో ముంబైలో భద్రతపై ప్రశ్నలు వస్తున్నాయి. హై ప్రొఫైల్ ప్రాంతం అయిన బాంద్రాలోనే ఇలాంటి పరిస్థితులు ఉంటే ఇక నగరంలోని మిగిలిన ప్రాంతాలు, సాధారణ ప్రజలకు రక్షణ ఏది అంటూ దేవేంద్ర ఫడ్నవీస్ నేతృత్వంలోని మహాయుతి కూటమి ప్రభుత్వంపై ప్రతిపక్ష ఉద్ధవ్ ఠాక్రే శివసేన పార్టీ తీవ్రంగా మండిపడుతోంది. బాంద్రాలోని ఒక హై ప్రొఫైల్ వ్యక్తిపై హత్యాయత్నం జరగడం సిగ్గుచేటు అని శివ సేన యూబీటూ నాయకురాలు ప్రియాంక చతుర్వేది మండిపడ్డారు. బాంద్రాలో సెలబ్రిటీలే సురక్షితంగా లేకుంటే.. ఇంకా ఎవరు సురక్షితంగా ఉన్నారంటూ మహారాష్ట్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. సైఫ్ అలీ ఖాన్పై దాడి జరిగిన తర్వాత.. ముంబైలో భద్రతపై ప్రియాంక చతుర్వేది పలు ప్రశ్నలు లేవనెత్తారు. సైఫ్ అలీ ఖాన్పై దాడి జరగడం.. ముంబై పోలీసుల పై, రాష్ట్ర హోంమంత్రి పై మరోసారి ప్రశ్నలను లేవనెత్తుతోం దని ఆమె పేర్కొన్నారు. పెద్ద పెద్ద వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని వారిపై దాడులు చేస్తూ.. ముంబై నగరాన్ని బలహీన పరిచే ప్రయత్నం జరగడాన్ని ఈ ఘటన చూపిస్తుందని తెలిపారు. మహారాష్ట్ర మాజీ మంత్రి, ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ దారుణ హత్య తర్వాత... ఇప్పటికీ ఆయన కుటుంబం న్యాయం కోసం ఎదురు చూస్తోందని మండిపడ్డారు. ఇక మరో బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్కు తరచూ హత్యా బెదిరింపులు వస్తున్నాయని పేర్కొన్న ప్రియాంక చతుర్వేది.. ఆయన బుల్లెట్ ప్రూఫ్ ఇంట్లో నివసించాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఆయనపై తరచూ హత్యాయత్నాలు జరుగుతున్నా ప్రభుత్వం తగిన రక్షణ కల్పించట్లేదని మండిపడ్డారు. ఇప్పుడు. సైఫ్ అలీ ఖాన్కు కూడా అదే పరిస్థితి వచ్చిందని తెలిపారు. చాలా మంది బాంద్రాలో నివసిస్తున్నా రని.. ఇది సెలబ్రిటీలు అత్యధికంగా ఉండే ప్రాంతం అని.. ఇలాంటి ప్రాంతంలో తగినంత భద్రత ఉండాలని డిమాండ్ చేశారు. సెలబ్రిటీలు సురక్షి తంగా లేకపోతే ముంబైలో ఎవరు సురక్షితంగా ఉన్నారంటూ ఆమె ప్రశ్నించారు.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# సెక్షన్–3 ప్రకారమే.. కృష్ణా జలాల పునఃపంపిణీ!

మొదటి పేజీ తరువాయి

నిర్మాణంలో ఉన్న, ప్రతిపాదనల దశలో ఉన్న ప్రాజెక్టులకు సైతం నీటి కేటాయింపులను కృష్ణా ట్రిబ్యునల్ పరిశీలించేందుకు అవకా శం చిక్కింది. తొలుత అంతర్రాష్ట్ర నదీ వివాదాల చట్టం (ఐఎస్‌డబ్ల్యూడీఏ) 1956లోని సెక్షన్-3 కింద.. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పునఃపంపిణీకి 2023 అక్టోబర్ 6న కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన అదనపు రెఫరెన్స్ ప్రకారమే విచారణ నిర్వహించాలని జస్టిస్ బ్రిజేష్‌కుమార్ నేతృత్వంలోని కృష్ణా ట్రిబ్యునల్-2 నిర్ణయం తీసుకుంది.

ఆ తర్వాతే ఏపీ కోరిన విధంగా రాష్ట్ర పునర్విభజన చట్టంలోని సెక్షన్ 89 కింద విచారణ నిర్వహిస్తామని తెలిపింది. తెలంగాణ దాఖలు చేసిన ఇంటర్‌లొక్యూటరీ అప్లికేషన్ (ఐఏ)పై గురువారం ఢిల్లీలో విచారణ నిర్వహించిన ట్రిబ్యునల్ ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ట్రిబ్యునల్ విచా రణకు తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి శాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు. ట్రిబ్యు నల్ నిర్ణయంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

**సమాంతర విచారణ జరపలేం**

ఏపీ పునర్విభజన చట్టంలోని సెక్షన్- 89 కింద రెండు రాష్ట్రాల సాక్షుల క్రాస్ ఎగ్జామినేషన్ ముగియడంతో ట్రిబ్యునల్‌లో ఇకవిచారణను ప్రారంభించాల్సి ఉండగా, ఐఎస్‌డబ్ల్యూడీఏ చట్టంలోని సెక్షన్-3 కింద కేంద్రం అదనపు రెఫరెన్స్ జారీ చేసింది. దీంతో పాటు సెక్షన్-89 కింద కేంద్రం చేసిన రిఫరెన్స్ కూడా విచారణకు సిద్ధంగా ఉండగా, రెండింటినీ కలిపి విచారణ జరపాలని కోరుతూ తెలంగాణ ఐఏ దాఖలు చేసింది. దీనిపై ఏపీ అభ్యంతరం తెలిపింది. మరోవైపు సెక్షన్-3 కింద కేంద్రం జారీ చేసిన అదనపు రెఫరెన్స్‌ను సవాలు చేస్తూ ఏపీ సుప్రీం కోర్టులో వేసిన రిట్ పిటిషన్ పెండింగ్‌లో ఉంది. అదనపు రెఫరెన్స్‌పై స్టే విధించాలని ఏపీ కోరగా, తమ తుది తీర్పునకు లోబడి ట్రిబ్యునల్ విచారణలో పాల్గొనవచ్చని ఆ రాష్ట్రానికి సుప్రీంకోర్టు సూచించింది. కాగా కేంద్రం జారీ చేసిన రెండు రెఫరెన్స్‌ల్లో కొన్ని అంశాలు ఒకేలా ఉండగా, మరికొన్ని అంశాలు లేవు.



రెండు రిఫరెన్స్‌లను కలిపి విచారించి తాము ఒకే తీర్పు జారీ చేస్తే భవిష్యత్తులో సుప్రీంకోర్టులో ఏపీకి అనుకూలంగా తుది తీర్పు వస్తే ఇబ్బందులొస్తాయని బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ తాజాగా అభిప్రాయపడింది. అదే జరిగితే తమ తీర్పులోని నిర్ణయాలు, నిర్ధారణకు వచ్చిన అంశాలను రెండు రెఫరెన్స్‌ల వారీగా విభజించడం ఇబ్బందికరంగా మారుతుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే రెండు రెఫరెన్స్‌లను కలిపి విచారించడం కంటే వేర్వేరుగా విచారించడమే మేలని తేల్చి చెప్పింది.

తొలుత రెండో రిఫరెన్స్‌పై విచారణే సమంజసం అయితే తొలుత ఏ రెఫరెన్స్‌పై విచారణ జరపాలన్న ప్రశ్న తలెత్తింది. రెండు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీకి జారీ చేసిన రెండో రెఫరెన్స్‌పై తొలుత విచారణ నిర్వహించడమే సమంజసమని ట్రిబ్యునల్ అభిప్రాయపడింది. 'ప్రాజెక్టుల వారీ'గా నీటి కేటాయింపులు జరపాలంటూ మొదటి రెఫరెన్స్‌లో ఉన్న అంశంతో పాటు మరికొన్ని ఇతర అంశాలతో రెండో రెఫరెన్స్‌కు సంబంధం ఉండడమే దీనికి కారణమని స్పష్టం చేసింది.

అయితే మొదటి రెఫరెన్స్ కింద నిర్వహించిన సాక్షుల క్రాస్ ఎగ్జామినేషన్‌ను రెండో రెఫరెన్స్‌పై విచారణ సందర్భంగా పరిగణనలోకి తీసుకోవడానికి ట్రిబ్యునల్ అంగీకరించింది. అయితే, రెండో రెఫరెన్స్ కింద నిర్వహించిన క్రాస్ ఎగ్జామినేషన్‌ను మొదటి రెఫరెన్స్ కింద పరిగణనలోకి తీసుకోలేమని స్పష్టం చేసింది. ఇక ఆయా డాక్యుమెంట్లను పరిగణనలోకి తీసుకోవాలా? వద్దా? అనే అంశంపై విచారణ సమయంలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపింది.

రెండు రెఫరెన్స్‌ల కింద ఏపీ, తెలంగాణ దాఖలు చేసిన అభ్యర్థనలు, సాక్ష్యాలు, డాక్యుమెంట్లను రెండు రెఫరెన్స్‌లకు ఉమ్మడి రికార్డులుగా పరిగణించాలని తెలంగాణ తన ఐఏలో కోరడంతో ట్రిబ్యునల్ ఈ మిశ్రమ నిర్ణయం తీసుకుంది. తదుపరి విచారణను ఫిబ్రవరి 19 నుంచి 21 మధ్య నిర్వహిస్తామని తెలిపింది.

**సెక్షన్ –3 ఏమిటి ?**

తెలంగాణ విజ్ఞప్తి మేరకు ఐఎస్‌డబ్ల్యూడీఏ-1956లోని సెక్షన్-3 కింద జస్టిస్ బ్రిజేష్‌కుమార్ నేతృత్వంలోని కృష్ణా ట్రిబ్యునల్‌కు అదనపు రెఫరెన్స్ (మరిన్ని విధివిధానాలను) జారీ చేస్తూ 2023 అక్టోబర్ 6న కేంద్ర జలశక్తి శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో నిర్మాణం పూర్తైన ప్రాజెక్టులతో పాటు నిర్మాణంలో ఉన్న, ప్రతిపాదన దశలోని ప్రాజెక్టులకు సైతం ప్రాజెక్టుల వారీగా కృష్ణా జలాలను పంపిణీ చేయాలని ఇందులో కేంద్రం ఆదేశించింది.

రాష్ట్ర పునర్విభజన చట్టంలోని సెక్షన్-89లోని క్లాజులు 89(ఏ), 89(బీ)లోని 'ప్రాజెక్టుల వారీగా' అనే పదానికి ఈ మేరకు విస్తృత అర్థాన్నిస్తూ గజిట్ నోటిఫికేషన్‌లో నిబంధన చేర్చింది. ఉమ్మడి ఏపీకి 75 శాతం నీటి లభ్యత ఆధారంగా కృష్ణా ట్రిబ్యునల్-1 గంపగుత్తగా 811 టీఎంసీలను కేటాయించగా, 65 శాతం లభ్యతతో 1005 టీఎంసీలను కృష్ణా ట్రిబ్యునల్-2 కేటాయించింది.

ట్రిబ్యునల్ కేటాయించిన నీళ్లతో పాటు పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో నాగార్జునసాగర్ ఎగువన లభ్యతలోకి వచ్చిన కృష్ణా జలాలను కలిపి రెండు రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాలని అదనపు రిఫరెన్స్‌లో కేంద్రం ఆదేశించింది. పోలవరం ప్రాజెక్టు ద్వారా 80 టీఎంసీల గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు తరలిస్తే, దానికి ప్రతిగా నాగార్జునసాగర్ ఎగువన ఉన్న రాష్ట్రాలు 80 టీఎంసీల కృష్ణా జలాలను వాడుకోవడానికి గతంలో బచావత్ ట్రిబ్యునల్ వెసులుబాటు కల్పించింది.

ఈ 80 టీఎంసీల్లో ఏ రాష్ట్రం వాడుకోని 45 టీఎంసీలను రెండు రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాల్సి ఉంది. ఈ 45 టీఎంసీలకు 1005 టీఎంసీలను కలిపి మొత్తం 1050 టీఎంసీలను సెక్షన్-3 కింద కృష్ణా ట్రిబ్యునల్-2 రెండు రాష్ట్రాలకు పంపిణీ చేయాల్సి ఉంది. తాజాగా సెక్షన్-3 కిందే తొలుత విచారణ జరపాలని ట్రిబ్యునల్ భావించడంతో తెలంగాణకు అనుకూలంగా నిర్ణయం వచ్చినట్లైంది.

తెలంగాణలో ప్రతిపాదన/నిర్మాణం దశలోని పాలమూరు-రంగారెడ్డి, డిండి, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, ఎస్ఎల్‌బీసీ, నారాయణపేట-కొడంగల్ వంటి ప్రాజెక్టులకు సైతం నీళ్లు కేటాయించే అంశాన్ని ట్రిబ్యునల్ పరిశీలించడానికి వీలు కలిగింది.

**సెక్షన్– 89 ఏమిటి?**

**ఏపీ పునర్విభజన చట్టం సెక్షన్–89లోని క్లాజు(ఏ) కింద బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ గడువును కేంద్రం పొడిగించింది. గతంలో రాష్ట్రాల్లోని 'ప్రాజెక్టుల వారీ'గా నిర్దిష్ట కేటాయింపులు జరిగి ఉండకపోతే ఇప్పుడు జరపాలని ఇందులో (తొలి రెఫరెన్స్) ట్రిబ్యునల్‌ను కోరింది. నీటి లభ్యత లేని సమయాల్లో ప్రాజెక్టుల వారీగా నీటి విడుదల విషయంలో అమలు చేయాల్సిన ఆపరేషన్స్ ప్రోటోకాల్స్‌ను సిద్ధం చేయాలని క్లాజు(బీ) కింద సూచించింది. 'ప్రాజెక్టుల వారీ'గా అని సెక్షన్ 89 ఉండగా, అందులో ఏ ప్రాజెక్టు లొస్తాయన్న అంశంపై స్పష్టత కొరవడింది.**

## 1500 కోట్ల భూములని ఓ పెద్దమనిషికి కట్టబెడుతున్నారు..

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

ఆ భూములకు పట్టాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు ఇందులో 170 ఎకరాలు ప్రభుత్వం ఇండస్ట్రీ లకి ఇచ్చింది

**అప్పటి టీఆర్ఎస్ నాయకులు కబ్జా చేయాలని అనుకున్నారు : రఘునందన్ రావు**



కేసీఆర్ కుటుంబం ధరణి పేరుతో దోచుకున్నది కక్కిస్తామని రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఢిల్లీ నేతలు చెప్పారని, చట్టంలో లొసుగులను అడ్డం పెట్టుకొని కొందరు మంత్రులు భూములు ఎలా కబ్జా పెట్టాలని చూస్తున్నారని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. శంకర పల్లి మండలం కొండకల్, రామ చంద్ర పురం మండలం వెలిమల గ్రామాల మధ్య కొంత మిగులు ల్యాండ్ ఉందన్నారు. 450 ఎకరాలు ఉంటుంది... 1993 లో అక్కడ ఉండే గిరిజనులు ఆ భూములు లో వ్యవసాయం చేసుకుంటున్నారని ఆయన అన్నారు. ఆ భూములకు పట్టాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారని, ఇందులో 170 ఎకరాలు ప్రభుత్వం ఇండస్ట్రీలకి ఇచ్చిందన్నారు. మిగులు భూమిని వేలిమల గ్రామానికి కేటాయించింది... ఆ భూమి ఎవరి కబ్జా లో ఉంది వారికి పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిందని, అప్పటి టీఆర్ఎస్ నాయకులు కబ్జా చేయాలని అనుకున్నారన్నారు రఘునందన్ రావు. ఆ నేత ఇప్పుడు కాంగ్రెస్ లో చేరారని, చివరకు 85 ఎకరాలు మిగిలింది ఆ భూమి నీ గిరిజనులు దున్నుకుంటున్నారన్నారు రఘునందన్ రావు.

అంతేకాకుండా..'Ccla లో అప్పుడు ఉన్న సారే ఇప్పుడు ఉన్నారు... అప్పుడు అటు ఎన్ని సూట్ కేస్ లు ఇచ్చారు... ఇపుడు ఇటు కూడా అన్నే సూట్ కేసు లు ఇచ్చాడు. అరబిందో ఫార్మా నిత్యా నంద రెడ్డి అయన కుటుంబ సభ్యులు ఆ భూమి తమదని క్లెయిమ్ చేసుకుంటున్నారు.. ఆ భూముల్లోకి పోలీస్ లు వెళ్లొద్దని హై కోర్టు ఆదేశాలు ఇచ్చింది ఈ నెల 8 న.. అయినా పోలీస్ లు అక్కడకి వెళ్లి గోడలు కట్టిస్తున్నారు... అక్కడ రైతులు పై 17 కేసు లు పెట్టారు... 15 వందల కోట్ల భూములని ఓ పెద్ద మనిషికి కట్ట బెడుతున్నారు... కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉన్న ఒక మంత్రి తన కుటుంబ సభ్యుల మీద మార్చుకుంటున్నారు..' అని రఘునందన్ రావు వ్యాఖ్యానించారు.

## సామాన్లు సర్ధుకో కేటీఆర్.. కర్మ ఎవరినీ వదిలిపెట్టదు

○ ఎమ్మెల్యే రాజాసింగ్

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:



ఈ ఫార్ములా రేసు నిర్వహణలో అవినీతి జరిగిందనే ఆరోపణలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జైలుకు వెళ్లడం ఖయమని వార్తలు వినిపిస్తున్నాయి. ఈక్రమంలో బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ కేటీఆర్ అరెస్ట్‌పై సెటైరికల్ ట్వీట్ చేశారు. అందులో కర్మ ఎవరిని వదిలిపెట్టదని రాసుకొచ్చారు. నా మీద కేసు పెట్టి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు జైలుకు పంపాయని రాజాసింగ్ గుర్తు చేసుకున్నారు. ఆ గేమ్ ఇప్పుడు ప్రారంభమైందని గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ ట్వీట్ చేశారు. జైలుకు వెళ్లేముందు కొన్ని వస్తువులు తీసుకెళ్లండని ఆయన కేటీఆర్‌కు సూచించారు.

నాలుగు జతల బట్టలు తీసుకెళ్లాలి. ఎందుకంటే జైల్లో కూడా ఫాషన్ అవసరం. ఓ దుప్పట, టవల్, హ్యాడ్ కర్చీఫ్, సబ్బు, ఓ డబ్బా పచ్చడి జైలుకు వెళ్లేముందు ప్యాక్ చేసుకోవాలని కేటీఆర్‌ను ట్యాగ్ చేసి ఎక్స్‌లో రాజాసింగ్ ట్వీట్ చేశారు. కటకలాల్లో ఉన్నప్పుడు ఎమోషన్‌కు గురై ఏడుపు కూడా వస్తుందని.. కన్నీళ్లు తూడుచుకోవడానికి కర్చీఫ్ ఉండాలని అన్నారు. జైల్లో ఉన్నా సరే.. శుభ్రంగా ఉండాలని అందుకే ఓ శుభ్రమైన టవల్ తీసుకెళ్లాలన్నారు. జైల్లో ఫుడ్ బాగోదు కాబట్టి.. పచ్చడి బాక్స్ పెట్టుకెళ్లమని సెటరికల్‌గా అడ్వైజ్ ఇచ్చారు. అలాగే ఇప్పుడుంది చలికాలం కాబట్టి ఓ వెచ్చని స్వెటర్ కూడా తీసుకెళ్లాలని మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు చెప్పారు. కర్మ ఎవరినీ ఊరికే వదిలిపెట్టదు.. అది సరైన టైం కోసం ఎదురుస్తుంది అంతే అని ఆయన ట్వీట్ లో రాశారు. అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ఇతరులను టార్గెట్ చేసినప్పుడు అది ఎలా ఉంటుందో మీరు కూడా రుచి చూస్తారని బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ ట్వీట్ లో రాశారు.2022 ఆగస్ట్‌లో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. దానికి కర్మగా ఇప్పుడు కేటీఆర్ అరెస్ట్ అవుతున్నారని రాజాసింగ్ ఈ ట్వీట్ చేశారు. ఓ వర్గంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కేసులో షాహినాత్ గంజ్ పోలీసులు ఆయన్ని అదుపులోకి తీసుకున్నారు. రాజాసింగ్‌కు 41 సీఆర్‌పీసీ కింద నోటీసులు జారీ చేశారు. తర్వాత కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. తర్వాత దాన్ని వెనక్కి తీసుకుంది.

## రేవంత్.. నువ్వు జైలుకెళ్లావని మాపై కక్ష సాధింపా?

○ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లాడు కాబట్టి.. అందర్నీ జైలుకు పంపాలని చూస్తున్నాడంటూ సంచలన ఆరోపణలు చేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి. ప్రపంచం మొత్తం చూసి వచ్చిన వ్యక్తి కేటీఆర్ ఇదంతా రేవంత్‌కు ఏం తెలుసు? అని ప్రశ్నించారు. ఇదే సమయంలో ఫార్ములా ఈ కారు రేసు కేసు అనే లొట్టపీసు కేసు అంటూ విమర్శించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ..'బీఆర్ఎస్ నేతల కుటుంబ సభ్యులను రేవంత్ వేధింపులకు చేస్తున్నాడు. గట్టిగా అడిగితే కేసులు పెడుతున్నారు. అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకూ ఒక్క రూపాయి రైతుభరోసా ఇవ్వలేదని అడిగినందుకు కేసులు పెడుతున్నారా?. రుణమాఫీ గురించి అడిగితే పెడుతున్నారా?. తులం బంగారం ఏమైందన్నందుకా కేసులు?. అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నిలదీస్తే కేసులు పెడుతున్నారు.కారు రేసు అనేది ఓ లొట్టపీసు కేసు. ఈ రేసు కోసం రాష్ట్రాల మధ్య పోటీ ఉంటుంది. ఆ పోటీలో తెలంగాణకు తీసుకొస్తే.. దాన్ని కూడా రేవంత్ రద్దు చేశాడు. తెలంగాణకు రూ. 700 కోట్లు లాభం వచ్చినట్టు నెల్సన్ సర్వేనే చెప్పింది. టెస్లా కంపెనీని తీసుకురావాలనేది కేటీఆర్ లక్ష్యం. ఆ కంపెనీని తీసుకురావడానికే కేటీఆర్ కారు రేసు తీసుకొచ్చారు. దాన్ని రేవంత్ అడ్డుకున్నాడు. రేవంత్ జైలుకు వెళ్లాడు కాబట్టి.. అందర్నీ పంపించాలని అనుకుంటున్నాడు.

కేటీఆర్ ప్రపంచం చూసి వచ్చిన వ్యక్తి. కేటీఆర్‌కు, రేవంత్ రెడ్డికి అదే డిఫరెన్స్. అవినీతే లేనప్పుడు ఏసీబీ ఎందుకు?. అసెంబ్లీలో చర్చ ఎందుకు పెట్టలేదు?. ప్రొసీజర్ ల్యాప్స్ కేటీఆర్ తప్పు ఎందుకు అవుతుంది?. పాలసీ డిసీషన్ మాత్రమే కేటీఆర్ తీసుకుంటారు తప్ప ప్రొసీజర్‌తో ఆయనకేం సంబంధం?. కేసీఆర్ ఫ్యామిలీ మెంబర్స్ నలుగురు పోతే.. 60 లక్షల మంది కేసీఆర్లు తయారు అవుతారు. కేసీఆర్ ఇచ్చిన బీఫామ్ మీద గెలిచి బీఆర్ఎస్‌ను అంటే ఊరుకోవాలా?. కేసీఆర్ బొమ్మ లేకుండా సంజయ్ కనీసం వార్డ్ మెంబర్ కూడా గెలవలేదు.

ఆర్డీవో మీద నేను ఒక్క మాటైనా మాట్లాడానా?. ఒక్కడితో నేను మాట్లాడితే ఆరుగురితో కేసులు పెట్టిస్తారా?. డీకే అరుణపై నువ్వు నోటికొచ్చినట్టు మాట్లాడినప్పుడు కేసు పెట్టలేదే?. నాడు జూపల్లిపై ఇష్టారాజ్యంగా చేస్తే కేసీఆర్ కేసులు పెట్టలేదు కదా?. నీకో న్యాయం మాకో న్యాయమా?. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీతో దాడి చేయిస్తారా? ఖమ్మంలో హరీష్ రావుపై దాడి జరిగింది ఇదేం సంస్కృతి? అంటూ ఘాటు విమర్శలు చేశారు.



## అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి

చివ్వెంల,తెలంగాణ ముచ్చట్లు:

ఆలయ అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని దురాజ్‌పల్లిలో పెద్దగట్టు శ్రీలింగమంతులస్వామి దేవాలయ చైర్మనగా పోలెబోయిన నర్సయ్యయాదవ్‌తో పాటు కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంలో వారు మాట్లాడారు. ఐదు రాష్ట్రాల నుంచి భక్తులు జాతరకు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉందని, వారికి కావాల్సిన మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు. గతంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీసీరోడ్లు, గుట్టపై హాల్ నిర్మించారన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కుర్ర సైదులు, వీరబోయిన సైదులు, సిరిపంగి సైదమ్మ, మెంతబోయిన లింగస్వామి, మెంతబోయిన చిన్నమల్లయ్య, పోలెబోయిన నరేష్‌పిళ్లై, కాంగ్రెస్ నాయకులు చకిలం రాజేశ్వర్‌రావు, కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరావత వీరన్ననాయక్, చింతమల్ల రమేష్, చింత శ్రీను, సతీష్, జనార్ధన తదితరులు పాల్గొన్నారు.



## సేవల్లో.. కవలలు

మోత్కూరు, తెలంగాణ ముచ్చట్లు:

అనాథలను చేరదీసి ఆశ్రమాల్లో చేర్పించి, ఆలనాపాలనా చూస్తారు. ఆపత్కాలంలో రక్తదానం చేస్తూ.. పేద విద్యార్థులకు బాసట అవుతున్నారు మోత్కూరు మండలం పాటిమట్లకు చెందిన శ్రీరాజమాత ఫౌండేషన్ నిర్వాహకులు, కవల సోదరులు ఏటెరుగు ఉదయ్‌కుమార్‌రెడ్డి, మనోజ్‌కుమార్‌రెడ్డి. కరోనా సమయంలో సినీనటుడు సోనూసూద్ వీరి సేవలను ఎక్స్ వేదికగా గుర్తించి వారికి అండగా నిలవడం విశేషం. 2012లో యాభై మందితో ఏర్పాటైన శ్రీరాజమాత ఫౌండేషన్‌లో ప్రస్తుతం మూడు వేల మంది యువసేవా కార్యకర్తలున్నారు. ఉదయ్‌రెడ్డి, మనోజ్‌రెడ్డి తండ్రి వెంకటనారాయణరెడ్డి హైదరాబాద్ అళ్వాల్‌లో పోలీస్‌శాఖలో ఆర్ఐగా పని చేశారు. చదువుకునే రోజుల్లోనే సోదరులిద్దరూ ఎన్ఎస్ఎస్‌లో చేరి సేవా కార్యక్రమాలపై స్ఫూర్తి పొందారు. ఇప్పటి వరకు మూడువేల మంది అభాగ్యులను చేరదీసి తగిన రీతిన సపర్యలు చేసి కొత్త దుస్తులు, ఆహారం, వైద్యం అందించి అనాథశ్రమాల్లో చేర్పించారు. ఇప్పటికీ 1,500 మందికి పైగా అనాథ మృతదేహాలకు సొంత ఖర్చులతో అంత్యక్రియలు జరిపించారు.తమ స్నేహితులతో ఫేస్‌బుక్, వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి రక్తదాన కార్యక్రమాన్ని నిరంతరంగా చేస్తున్నారు. తలసేమియా వ్యాధిగ్రస్తులు 40 మందికి రక్తదానం నిర్వహిస్తున్నారు. అనాథలు, వృద్ధులు, భిక్షగాళ్లకు చేరదీసి దాతల సహకారంతో వారంలో నాలుగురోజులు అన్నదానం చేస్తున్నారు. నాలుగేళ్లుగా మోత్కూరు మండలం పాటిమట్ల, డి.రేపాక, దాచారం, ఆలేరు, జీడికల్, సుద్దాల, పెంబర్తి పాఠశాలల్లో పేద విద్యార్థులకు రాతపుస్తకాలు, అభ్యసన సామగ్రి అందిస్తున్నారు. పాటిమట్లలో పేద విద్యార్థుల కోసం స్వచ్ఛందంగా విద్యాకేంద్రాన్ని ఏర్పాటు చేసి ట్యూషన్లు చెప్పిస్తూ, విద్యాప్రమాణాలు, క్రమశిక్షణ పెంపొందించే కార్యక్రమాలు రెండేళ్లుగా చేస్తున్నారు. ఫౌండేషన్ సూచన మేరకు హైదరాబాద్ పాతబస్తీకి చెందిన నిరుపేద నిహారికకు కాలేయ మార్పిడి చికిత్సకు రూ.22 లక్షలు సోనూసూద్ అందించారు. నేషనల్ ఉమెన్ వెల్ఫేర్ కౌన్సిల్ ఢిల్లీ వారు 2019 జనవరిలో సేవా పురస్కారం, 2013లో ఏపీ ఎయిడ్స్ సంస్థ నుంచి ఇంటర్నేషనల్ యూత్, 2014లో ఎన్ఎస్ఎస్ స్టేట్ బెస్ట్ వాలంటరీ అవార్డు, 2019లో ఢిల్లీలో నేషనల్ హ్యూమన్ వెల్ఫేర్ అసోసియేషన్ నుంచి యూత్ ఐకాన్ ఆఫ్ ఇండియా, 2019లో ఢిల్లీలో రాష్ట్రీయ గౌరవ్, కొవిడ్‌లో సేవలకు 13 కొవిడ్ వారియర్స్, రక్తదానం చేసినందుకు, వివిధ సేవలకు గుర్తింపుగా 18 అవార్డులు అందుకున్నారు. సినీ ఫైట్ మాస్టర్లు రామ్, లక్ష్మణ్‌లు ఫౌండేషన్ సేవలకు టాటా ఓమ్నీ కారు బహూకరించారు. తమ సేవలను నిరంతం కొనసాగిస్తామని చెబుతున్నారీ కవల సోదరులు ఉదయ్‌రెడ్డి, మనోజ్‌రెడ్డి.



## జాతీయ రహదారి నిర్మాణంలో అర్హత గల ప్రతి ఒక్కరికి పరిహారం


○ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల తెలంగాణ ముచ్చట్లు

జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మంచిర్యాలవరంగల్‌ఖమ్మం విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో బాధితుల కోల్పోయిన వివరాలను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్రావుతో కలిసి పరిశీలించి కార్యాలయానికి వచ్చిన బాధితులతో మాట్లాడారు. జాతీయ రహదారి 163జి 384 కిలోమీటర్ల మేర ఉంటుందని, రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్ధిదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని నిర్దేశిత ధరల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందని, నష్టపోయిన వారు ఆలస్యం చేయకుండా త్వరగా దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 8వ వేతన సంఘం ఏర్పాటు.. కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:



కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్లకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు గురువారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. వేతన సంఘం సిఫార్సుల మేరకు వేతనాలు పెరగనున్నాయి. 2026 జనవరి 1 నుంచి కొత్త వేతనాలు అమల్లోకి రానున్నాయి. త్వరలోనే కొత్త కమిషన్ ఛైర్మన్, ఇద్దరు సభ్యులను నియమించనున్నారు.

**షార్‌లో మూడో లాంచ్ ప్యాడ్ ఏర్పాటుకు ఆమోదం**

శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లో మూడో లాంచ్ ప్యాడ్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,985 కోట్ల వ్యయంతో మూడో లాంచ్ ప్యాడ్‌ను నిర్మించనున్నారు. ఎన్‌జీఎల్‌వీ, ఎల్ఎంవీ3 ప్రయోగాలకు అనుగుణంగా మూడో లాంచ్ ప్యాడ్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఎన్‌జీఎల్‌వీ ద్వారా భారీ ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టే అవకాశం ఉంటుంది. మనుషులను రోదసిలోకి పంపడానికి అనుకూలంగా లాంచ్‌ప్యాడ్ రూపొందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. నాలుగేళ్ల వ్యవధిలో దీనిని పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు.



## ఆదివాసి న్యాయ కళాశాలపై ఉద్యమిస్తాం

- జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి...

**తెలంగాణ ముచ్చట్లు (నూగురు ) వెంకటాపురం ములుగు జిల్లా**

ఆదివాసి న్యాయ కళాశాల కోసం ఉద్యమిస్తామని,త్వరలో గొండ్వానా సంక్షేమ పరిషత్ నాయకులు కార్యకర్తలు దండయాత్రకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.గురువారం నాడు వెంకటాపురం ఆర్ ఎం బి గెస్ట్ హౌస్ ఆవరణంలో జి.ఎస్.పి ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర మాట్లాడుతూ. 5వ షెడ్యూల్ భూభాగంలోని భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఒరిస్సా, చతిస్గడ్, భద్రాచలం కేంద్రంగా నాయకళాశాల ఏర్పాటు చేస్తే ఆంధ్రప్రదేశ్,తెలంగాణ ఆదివాసి యువతీ యువకుల ఆదివాసి చట్టాలపై అవగాహన ఉంటుందని ఆయన అన్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారినప్పటికీ ఆదివాసి జీవితాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడ లాగే ఉన్నాయని, ఆదివాసి బ్రతుకులు ఏమాత్రం మారలేదని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని గుర్తు చేశారు. ఆదివాసీల కోసం ఐటిడిఏ ఉన్నప్పటికీ ఆదివాసి విద్య,ఉద్యోగ అవకాశాలు వైపు తీసుకుపోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆరోపించారు.ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసిలు పడుతున్న సమస్యలు నియోజకవర్గ ఆదివాసీ ఎమ్మెల్యేలకు ఫిర్యాదులు చేసినప్పటికీ వారు చట్టసభలో ప్రస్తావించకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఏజెన్సీ చట్టాలపై ఏమాత్రం గౌరవం ఉన్న 1/70 పేసా చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేసే దిశగా ప్రభుత్వాన్ని ఆదివాసి ఎమ్మెల్యేలు డిమాండ్ చేయాలని కోరారు. అలాగే భద్రాచలం కేంద్రంగా ఆదివాసీ న్యాయ కళాశాల ఏర్పాటుకై అసెంబ్లీలో ప్రస్తావించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆదివాసి సమాజ ఆదివాసీ ఎమ్మెల్యేలను ద్రోహులుగా చూస్తుందని పూనెం సాయి అన్నారు. త్వరలో గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో న్యాయ కళాశాలకై ఉద్యమిస్తామని త్వరలో తేదీని కూడా ఖరారు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కారం ఆనంద్,శంకర్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా లబ్ధిదారుల ఎంపిక

- క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలి
- మెదక్ ఆర్డీవో రమాదేవి.

**మెదక్ బ్యూరో తెలంగాణ ముచ్చట్లు:**

మెదక్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలకు అనుగుణంగా లబ్ధిదారుల ఎంపికకు కసరత్తును గురువారం ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో జరుగుతోన్న సర్వే సరళిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మెదక్ ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలను గుర్తించాలని, భూములు, ఆదాయం, వంటి వివరాలను తప్పులు లేకుండా ఫార్మ్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సర్వేలో భాగంగా విచారణలో తేలిన వివరాల ఆధారంగా అర్హుల జాబితాను రూపొందించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు,ఆర్ ఐ లక్ష్మణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి సంబరాల్లో ముగ్గుల పోటీలు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

చింతకాని మండలం నేరడ గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయం వద్ద జరిగిన ముగ్గుల పోటీల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు షేక్ దస్తగిరి మట్టా రవి పఠాన్ సొందు పొట్లపల్లి కోటయ్య బండి వెంకటేశ్వర్లు పులిపాటి భద్రయ్య పులిపాటి వెంకన్న మట్టా సీతారాములు మట్టా వెంకటరావు మట్టా శంకర్ మట్టా వినయ్ పరికపల్లి శ్రీకాంత్ షేక్ నాగుల్ మీరా షేక్ ఉప్పల్ అన్నపురెడ్డి పుల్లయ్య షేక్ బాబా మట్టా హరిబాబు షేక్ మస్తాన్ ఆటో గోపి పులిపాటి వీరబాబు పఠాన్ పాషా బండి నాగేష్ బండి గోపి అన్నపురెడ్డి తిరుపతిరావు మట్టా నరేష్ మట్టా సాగర్ మట్టా శంకర్ మట్టా వీధిబాబు షేక్ సలాం షేక్ సుల్తాన్ షేక్ పాపి షేక్ నాగుల్ మీరా షేక్ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు





## నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాల అమలుకు సర్వే షురూ

- అర్హులెవరూ కూడా ఎటువంటి ఆందోళన చెందవద్దు
- విడతల వారీగా లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుంది
- రామాయణపేట మున్సిపాలిటీ, కట్ర్యాల గ్రామం లో
- సర్వే తీరును పరిశీలిస్తున్న కలెక్టర్
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా తెలంగాణ ముచ్చట్లు:**

జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నూతన ఆహార భద్రతా కార్డులు ఇందిరమ్మ ఇండ్లుకు లబ్ధిదారుల ఎంపిక నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాల అమలుకు సర్వే ప్రారంభం అయినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం మెదక్ జిల్లా రామాయంపేటలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విస్తృతంగా పర్యటించారు. రామాయంపేట మండలం కాట్రయల గ్రామంలో మున్సిపాలిటీ పరిధిలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు ఇందిరమ్మ ఇండ్లుకు విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సర్వే తీరును పరిశీలిస్తూ ఇంట్లో సభ్యులతో మాట్లాడారు. ఇంట్లో ఎంత మంది ఉంటారు. ఏం జీవనం సాగిస్తారు పొలం ఉందా ఎన్ని ఎకరాలు ఉంది వంటి తదితర వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. ప్రతి నిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే దిశగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందన్నారు. లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీకి నిరుపేదల గుర్తింపుకు సర్వే ప్రక్రియలో పారదర్శకంగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా పర్యవేక్షణకు అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించగా, విచారణా బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాలను సేకరిస్తున్నాయని ఆయన వివరించారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. సర్వే తీరును పరిశీలించి జిల్లా కలెక్టర్ అభినందించారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొరకు తీసుకున్న భూములు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావు లేకుండా పకడ్బందీగా నమోదులు చేస్తున్నట్లు తెలిపారు. సర్వేలో ఏమైనా సమస్య వస్తుందా వస్తే కారణాలను వ్రాయాలని సూచించారు.16 నుండి 20వ తేది వరకు సర్వే జరుగుతుందని 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కాకపోతే విడతల వారీగా లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందన్నారు. అర్హులెవరూ కూడా ఎటువంటి ఆందోళన చెందవద్దన్నారు. అయోమయానికి గురికాకుండా తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా పారదర్శకంగా అత్యంత జాగ్రత్తగా నిర్దేశిత గడువు లోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట ప్రత్యేక అధికారి ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్,రామాయంపేట తాసిల్దార్ రజని, మండల అభివృద్ధి అధికారి, ఆయా మండలాల, గ్రామాల, ఎంపీఓలు, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు, సర్వేయర్ లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మృత దేహానికి నివాళులర్పించిన మంచాల ఎల్లయ్య

**జఫర్‌గడ్,తెలంగాణ ముచ్చట్లు:**

మండల కేంద్రంలో గుర్రం సతీష్ తల్లి పుషమ్మ మరణించగా స్టేషన్ ఘన్‌పూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య గురువారం పుషమ్మ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వారితో పాటు పట్టపూరి విజయ్ గౌడ్, మధు తదితరులు ఉన్నారు.

## మైనారిటీస్ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో చేరుటకు దరఖాస్తు చేయాలి

- జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా లోని ఏడు తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో చేరుటకు ఆన్లైన్ లో దరఖాస్తు సమర్పించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 202526 విద్యా సంవత్సరానికిగాను అడ్మిషన్ల ప్రక్రియ జనవరి 18 నుండి మొదలై ఫిబ్రవరి 28 వరకు ముగియనున్నదని, 5వ, 6వ, 7వ, 8వ తరగతులలో పాఠశాలల యందు, ఇంటర్మీడియేట్ లో కళాశాలల యందు చేరగోరు అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు www.tmreistelangana.cgg.gov.in వెబ్ సైట్ నందు తమ దరఖాస్తు వివరాలు నమోదు చేసుకోవాలని, ఇందులో 75శాతం మైనారిటీస్ (ముస్లిమ్స్, క్రిస్టియన్స్, పార్సిస్, జైన్స్, సిక్కులు, బుద్ధిస్ట్స్), 25 శాతం నాన్ మైనారిటీస్ (ఎస్.సి, ఎస్.టి, బి.సి & ఓసి) ల కొరకు సీట్లు రిజర్వు చేయబడినట్లు, ప్రతి క్యాటగిరిలో అనాధలు, వికలాంగులు, వితంతువుల, సైనిక ఉద్యోగ/ విశ్రాంత ఉద్యోగుల పిల్లలకు 3 శాతం రిజర్వు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు ప్రిన్సిపల్స్, మైనారిటీ గురుకుల పాఠశాలలు వారిని సంప్రదించాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## హలో మాదిగ.. చలో హైదరాబాద్

- మందకృష్ణ మాదిగ పిలుపు
- లక్ష డప్పులు వేయి గొంతుల పాటల సిడి ని ఆవిష్కరించిన మందకృష్ణ మాదిగ
- ఖమ్మం లోని ఎన్ 7 స్టూడియోస్ లో అట్ట హసంగా సిడి ఆవిష్కరణ వేడుకలు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

వచ్చే నెల ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో తలపెట్టిన లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రూపొందించిన పాటల సిడి ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, ఎస్సీ వర్గీకరణ ఆశాజ్యోతి మన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆవిష్కరణ చేశారు. ఖమ్మం లోని మామిళ్లగూడెం ఆర్ అండ్ బి అతిథి గృహం సమీపంలో ఉన్న ఎన్ 7 స్టూడియోస్ లో ఈ పాటల సిడి ని ప్రజా యుద్ధ నౌక ఏపూరి సోమన్న తో కలిసి మంద కృష్ణ మాదిగ అట్ట హసంగా గురువారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ... హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు... వేల గొంతు కుల కార్యక్రమం కానీ విని ఎరుగని రీతిలో జరగబోతుందని, ఎస్సీ వర్గీకరణ ను రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున రాష్ట్ర నలుమూలల నుంచి కళాకారులు, మేధావులు సబండవర్గాలు తరలిరాబోతున్నాయని తెలిపారు. ఎస్సీల న్యాయబద్ధమైన డిమాండ్ ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఫిబ్రవరి 7 న లక్షలదిగా హైదరాబాద్ తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఖమ్మం లోని ఎన్ 7 స్టూడియోస్ రికార్డింగ్ థియేటర్ చైర్మన్ నందిగామ రాజ్ కుమార్ జానీ ఆధ్వర్యంలో 20 పాటలతో సిడి ని రూపొందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా యుద్ధ నౌక ఏపూరి సోమన్న,గిద్దే గళం గిద్దె రామ నర్సయ్య, ఎన్7 స్టూడియోస్ రికార్డింగ్ థియేటర్ చైర్మన్ నందిగామ రాజ్ కుమార్ జానీ,మ్యూజిక్ డైరెక్టర్ బొమ్మెర అరవింద్,వినయ్, బలరాం,దగ్గుపాటి రమా దేవి,సినిమాటిక్ శ్యామ్,సినిమా డైరెక్టర్ సాయి,సింగర్ అక్బర్,రచయిత కొమ్ము రవి,టెక్నికల్ టీమ్ వాసు,కిరణ్,ప్రసాద్,శ్రావణ్, సందీప్,ముష్టికుంట్ల ప్రవీణ్, జాక్సన్ పలువురు జర్నలిస్టులు, నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ తోడ్పాటుతో మహిళలు ఆర్థికంగా బలపడాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**





మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల ద్వారా అందించే తోడ్పాటును వినియోగించుకొని ఆర్థికంగా బలపడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, పెనుబల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 5 ఇందిరా మహిళా శక్తి యూనిట్లను ప్రారంభించారు. పెనుబల్లి మండలంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద నూతనంగా ఏర్పాటు చేసిన సాయి డిజిటల్ స్టూడియో అండ్ వీడియో, నైస ఫ్యాషన్ డిజైనర్ అండ్ టైలరింగ్, ఎన్ఎన్ బ్యూటీ పార్లర్, ఎంఎన్ ఫ్యాషన్స్ లేడీ వియర్, శ్రీ హనుమాన్ టైలర్స్ యూనిట్ లను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ తోడ్పాటుతో ప్రారంభించిన వ్యాపార యూనిట్లను మహిళలు చాకచక్యంగా నడిపిస్తూ లాభాలు అర్జించాలని తెలిపారు. వ్యాపారాలకు అవసరమైన సామాగ్రిని నాలుగు చోట్ల పరిశీలించి, నాణ్యతతో తక్కువ ధర ఉన్న దగ్గర నుంచి కొనుగోలు చేయాలని, ప్రస్తుత మార్కెట్ ట్రెండ్స్ అనుగుణంగా వ్యాపారం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. మహిళలు తాము తయారు చేసే ప్రొడెక్ట్ ప్యాకింగ్, వాటికి బ్రాండింగ్ కల్పించడంపై దృష్టి సారించాలని అన్నారు. మహిళా శక్తి యూనిట్ లో గ్రౌండింగ్ తో పాటు అవి విజయవంతంగా నడిచేందుకు అవసరమైన సహాయ, సహకారాలు, చేయాల్సిన బాధ్యత మనపై ఉంటుందని, దీని కోసం మహిళలకు వ్యాపార దృక్పథం, అధికంగా లాభాలు ఎక్కడి నుంచి రాబట్టాలనే ఆలోచన సరళి రావాలని, తక్కువ రిస్క్ తో వ్యాపారాలు ఎలా చేయాలి వంటి అంశాలు మహిళలకు నేర్పించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీవో రాజేందర్, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, పెనుబల్లి మండల తహసీల్దార్ ప్రతాప్ ఎంపిడివో అన్నపూర్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

## అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**



మార్కెట్ లో అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ఖమ్మం పత్తి మార్కెట్ యార్డులో బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ యార్డులో రాత్రి జరిగిన సంఘటన దురదృష్టకరమని, దీనికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ప్రస్తుతం పోలీసుల విచారణలో ఉందని అన్నారు. ప్రమాదంలో పత్తి బేల్లు తగలబడుతున్నాయని తెలిసిన వెంటనే నష్ట నివారణ చర్యలకు ఆదేశించామని, 10 నిమిషాలలో ఫైర్ ఇంజన్ రావడం వల్ల ప్రమాద విస్తృతి తగ్గిందని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాల నివారణకు, ప్రమాదం ఎందుకు జరిగిందో కారణాలు తెలుసుకోవాల్సి ఉందని, మార్కెట్ లో ఉన్న భద్రత ఏర్పాట్లు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని సరైన నివేదికను ప్రభుత్వానికి అందించాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మార్కెట్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు 100 కోట్ల రూపాయలతో ఆధునీకరణ పనులు ప్రారంభిస్తామని, త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. మార్కెట్ కు చుట్టూ ఉండే రోడ్లు విశాలంగా, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఉండాలని, మన మార్కెట్ పూర్తి స్థాయిలో పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. హైదరాబాద్ లో వెయ్యి కోట్లు గాని, రెండు వేల కోట్లు గాని ఖర్చు పెట్టి మెగా మార్కెట్ అభివృద్ధికి ప్రభుత్వం ఆలోచిస్తుందని, విమానాశ్రయం దగ్గరలో ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్ మధ్యలో 400 ఎకరాలలో ఈ మార్కెట్ అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. వరంగల్, నిజామాబాద్, ఖమ్మం వంటి పెద్ద పెద్ద మార్కెట్ లు అభివృద్ధి చేసేందుకు నివేదికలు సిద్ధం చేస్తున్నామని, రైతులకు వ్యాపారులకు సౌకర్యంగా ఉండే విధంగా, ఎవరు నష్టపోకుండా ఉండే విధంగా కొత్త మార్కెట్ నిర్మాణం ఉంటుందని అన్నారు. నూతన మార్కెట్ అందుబాటులోకి వచ్చేలోగా మిర్చి పంటను పత్తి మార్కెట్లో కూడా అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. గతంలో సిద్దారెడ్డి కళాశాల ఉండే ప్రదేశంలో పత్తి మార్కెట్, పక్కన కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని ప్రస్తుతం ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ మిర్చి ఘాటు అధికంగా అయినందున మద్దులపల్లిలో కొత్త మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం ప్రజలకు, రైతులకు, వ్యాపారులకు అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని, అగ్ని ప్రమాదానికి గల కారణాలను కనిపెట్టి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మార్కెట్ నిర్మాణం కలెక్టర్ నిరంతరం పర్యవేక్షించాలని, వర్షాకాలంలోపు మార్కెట్ కు స్వరూపం రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, ట్రేడర్లు, తదితరులు పాల్గొన్నారు.


## ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**




ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ నెలవారీ తనిఖీ చేశారు. ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. భద్రతా సిబ్బంది షిఫ్టుల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ సిహెచ్. స్వామి, ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు తదితరులు ఉన్నారు.



## పేదల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్.. ఓ వరం లాంటిది

- కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్
- ఖమ్మం ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఎల్ఓసీ పత్రం అందజేత

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

పేదలు, మధ్యతరగతి ప్రజానీకం అత్యవసర వైద్య సేవలు పొందేందుకు.. ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) ఒక వరం లాంటిదని కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ అన్నారు. ఖమ్మం నగరంలోని రాపర్తి నగర్ కు చెందిన ఎలగందుల విజయలక్ష్మి.. హైదరాబాద్ లోని నిజాం వైద్య, విజ్ఞాన సంస్థ (నిమ్స్)లో అత్యవసర వైద్య సేవలు పొందేందుకు.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో రూ.1,05,000 ఎల్ఓసీ పత్రం మంజూరైనట్లు తెలిపారు. ఈ మేరకు గురువారం..ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో..ఎలగందుల విజయలక్ష్మి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ ఎల్ఓసీ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు మెరుగైన, అత్యవసర చికిత్స అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని అన్నారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చొరవతో.. ఇప్పటికే అనేకమందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు చేశామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి.. ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో.. బాధిత కుటుంబ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## సేవా దృక్పథంతో పని చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రజలకు వేగవంతంగా సేవలు అందించాలి
- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- వేంసురు మండలంలో తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజల పట్ల సేవా దృక్పథంతో పని చేసి, ప్రభుత్వ వైద్య సేవల పట్ల విశ్వాసం కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం వేంసూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, మండల తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో డ్రగ్స్ (మందుల) నిల్వల సద్వినియోగం, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ మొదలగు వివిధ అంశాలను కలెక్టర పేరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన, రెస్పాన్స్ అయ్యే విధానం మరింత మెరుగ్గా ఉండాలని, మనం ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే ఆలోచనా విధానంతో పని చేయాలని, పేషెంట్లతో మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని, ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరు కావాలని అన్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి, ఎన్ని సాధారణ, సిజేరియన్ ఆపరేషన్లను చేసింది అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, ఈ దిశగా మొదటి నుండే గర్భిణిలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, ప్రసవం దగ్గరికి వచ్చిన గర్భిణీ మహిళను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేయాలని అన్నారు. మందుల వివరాలు ఎప్పటి కప్పుడు అప్డేట్ చేసుకొని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కడా మందుల కొరత ఉండటానికి వీల్లేదని అన్నారు. ల్యాబరేటరీ పరిశీలించి, ఎన్ని రకాల పరీక్షలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. ల్యాబరేటరీ లో పరీక్షలకు కావాల్సిన పరికరాలు, మందుల లభ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. టేలీమానస్ నిర్వహణ గురించి, ఆసుపత్రిలో సౌకర్యాలు, సమస్యల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది పని తీరుపై అనేక ఫిర్యాదులు అందుతున్నాయని, పద్ధతి మార్చుకోకపోతే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ హెచ్చరించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం పట్ల సహించమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు సేవలు నిర్ణీత కాలంలోగా అందజేయాలని, ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫిర్యాదులు వస్తే సహించేది లేదని, కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా వేంసూరు మండల తహసీల్దార్ ఎం.ఏ. రాజు, వైద్యాధికారులు డా. కె. ఇందు ప్రియాంక, డా. కె. శ్రీవిద్య, డా. ఎస్కె. హసీనా, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఈ నెల 23న కొత్తగూడెం ఎయిర్ పోర్టు స్థల పరిశీలనకు రాక

- గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయ ఏర్పాటు సాధ్యాసాధ్యల పరిశీలన
- పాల్వంచ, కొత్తగూడెంలో పలు ప్రాంతాలలో పర్యటన

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**



ఈనెల 20న ఎయిర్ పోర్టు స్థల పరిశీలన కోసం రావాల్సిన కేంద్రబృందం 23వ తేదీన పర్యటిస్తుందని మంత్రి తుమ్మల తెలియచేశారు. నిన్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో చరవాణిలో కేంద్ర బృంద పర్యటన కోసం చర్యలు తీసుకోవాలని కోరగా, ఈ నెల 23న జిల్లాకి బృందాన్ని పంపించేల చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ బృందం పాల్వంచ కొత్తగూడెం ప్రాంతాలలో పర్యటిస్తారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. కొత్తగూడెం పాల్వంచ పరిధిలోని పరిసర ప్రాంతాల్లో ఎయిర్ పోర్టు నిర్మాణం కోసం పలు భూములు గుర్తించామని అక్కడ సర్వే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు లేఖ రాశారు. అంతేకాకుండా ఈ సర్వే కోసం నిధులు కూడా మంజూరయ్యాయని (జీవో నెం.5, తేది:04.01.2025 జతచేయడమైనది), అలాగే జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి పలు అనువైన ప్రాంతాలను గుర్తించామని, ఆ ప్రాంతాల సాధ్యాసాధ్యాలు నిర్ధారించేలా సర్వే వెంటనే చేపట్టాలని కోరారు.

**23న ప్రత్యేక బృందం జిల్లాలో పర్యటన...**

మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు సాధ్యాసాధ్యాల పరిశీలనకు 6గురు సభ్యుల ప్రత్యేక బృందం వస్తున్నట్లు వెల్లడించారు. ఈ బృందంలో ఏరో ప్లానింగ్ ఇంజనీర్ శ్రీ అబ్దుల్ అజీజ్, అర్క్ టెక్ శ్రీ మహ్మద్ సఖీబ్, ఆపరేషన్స్ ఇంజనీర్ శ్రీ ప్రశాంత్ గుప్తా, సి.ఎన్.ఎస్ శ్రీ ఆర్. దివాకర్, ఇంజనీర్ శ్రీ మనీష్ జోన్వాల్, ఎఫ్.పి.డి శ్రీ ప్రవీణ్ ఉన్ని కృష్ణన్ వస్తున్నట్టు తెలిపారు. ఈ బృందం పర్యటనకు కావలసిన అన్ని ఏర్పాట్లు చూడాలని, వారు కోరిన రెవిన్యూ డిపార్ట్ మెంట్ (భూ సేకరణ), ఫారెస్ట్, వాటర్ రిసోర్సెస్ మరియు ఏవియేషన్ బృందాన్ని వారికి అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని మంత్రి తుమ్మల ఆదేశించారు. వారి పర్యటనలో భాగంగా సదరు బృందానికి వారు కోరిన సమాచారం ఇచ్చేలా సంబంధిత విభాగాలు సిద్ధంగా ఉండాలని, వారి పర్యటనకు కావాల్సిన ఏర్పాట్లను రెవెన్యూ యంత్రాంగం సిద్ధం చేయాలని కోరారు.

**విమానాశ్రయం తో రూపురేఖలు మారనున్న కొత్తగూడెం...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. విమానాశ్రయం ఏర్పాటుతో కొత్తగూడెం పాల్వంచ ప్రాంతాల రూపు రేఖలు మారుతాయన్నారు. వేలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు. వాణిజ్యపరంగా, పర్యాటక పరంగా, పారిశ్రామికపరంగా జిల్లా అభివృద్ధికి విమానాశ్రయం ఎంతో దోహదం చేస్తుందన్నారు. దక్షిణయోధ్యగా పేరొందిన భద్రాచలం ప్రాంతానికి దేశ విదేశాల నుంచి పర్యాటకులు సైతం వచ్చేందుకు ఈ విమానాశ్రయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

**కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు...**

జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు కోసం సహకరిస్తున్న కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రివర్యులు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేశారని, అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు



## అండర్ డ్రైనేజ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**


పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామ వీవర్స్ కాలనీలో అండర్ డ్రైనేజ్ నిర్మాణానికి గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో పారిశుధ్య లోపానికి ప్రధాన కారణమయ్యే డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరిచేందుకు వెల్దురు గ్రామ వీవర్స్ కాలనీలో జిల్లా పరిషత్ నిధులనుంచి 7లక్షలు ఖర్చు చేసి అండర్ డ్రైనేజి నిర్మాణం చేపట్టామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పనులను నాణ్యవంతంగా వేగవంతంగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి బాలచంద్రయ్య, రమేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాబు రెడ్డి, మాజీ ఎంపిటిసి సి .వెంకటయ్య మనిగిల్ల తిరుపతిరెడ్డి గట్టు యాదవ్ వెంకటేశ్వర్ రెడ్డి టైలర్ రవి, , వివేక్, పెద్దమందడి తాసిల్దార్, పంచాయతీరాజ్ ఏఈ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**--ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**

క్రీడల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఈ క్రమంలో నూతన స్టేడియాలను నిర్మిస్తూ... క్రీడకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో గత 5రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడా పోటీల విజేతలకు ఆయన గురువారం బహుమతులను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ఎంతో ప్రోత్సహిస్తుందని క్రీడలతో దేహదారుడెం లభించడమే గాక అంతర్జాతీయ స్థాయి గుర్తింపును పొందవచ్చునని ఆయన అన్నారు.ఉన్నత విద్యతోపాటు క్రీడలపై దృష్టి సారించి యువత సన్మార్గంలో నడవాలని ఆయన సూచించారు.గ్రామంలో గత 5 రోజులుగా క్రీడలను నిర్వహించిన నిర్వాహకులు రాజశేఖర్, ఉదయ్, సతీష్, ధర్మేందర్లను ఎమ్మెల్యే అభినందించారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి , గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి బాలచంద్రయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాబు రెడ్డి, రమేష్, మాజీ ఎంపిటిసి సి .వెంకటయ్య పెద్ద శ్రీనివాస్ రెడ్డి, మణిగిల్లా తిరుపతి రెడ్డి, రవి, గట్టు యాదవ్ వెంకటేశ్వర్ రెడ్డి టైలర్ రవి, వివేక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి


- వెల్టూర్ లో వ్యాపార సముదాయాలకు ప్రారంభోత్సవం
- వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండలం వెల్టూర్ జాతీయ రహదారిపై గ్రామ యువకులు బాలకృష్ణ, నవీన్ ఏర్పాటు చేసుకున్న హెల్త్ మార్ట్, బైక్ పాయింట్ లను గురువారం ఎమ్మెల్యే మేఘా రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల వేటలో భవిష్యత్తును పాడు చేసుకోకుండా ఉద్యోగ ప్రయత్నాలతో పాటే స్వయం ఉపాధి పై దృష్టి సారిస్తే యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేసుకున్న ఇద్దరి యువకులను ఆయన అభినందించారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి బాలచంద్రయ్య, రమేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాబు రెడ్డి, మాజీ ఎంపిటిసి సి .వెంకటయ్య గట్టు యాదవ్ వెంకటేశ్వర్ రెడ్డి టైలర్ రవి, వివేక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్






# ఛలో మానుకోటకు ఉద్యమకారులు తరలిరావాలి

- ఉద్యమ కారుల ఆత్మ గౌరవ యాత్రను విజయవంతం చేయాలి
- టఫ్ మండల అధ్యక్షులు ఎండీ అన్వర్,పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్

**వర్ధన్నపేట,తెలంగాణ ముచ్చట్లు:**

ఛలో మానుకోట సభకు ఉద్యమకారులు తరలిరావాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎండీ అన్వర్,పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్,జిల్లా నాయకులు ఐత ప్రవీణ్ కుమార్ లు కోరారు. గురువారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో టఫ్ మండల అధ్యక్షులు ఎండీ అన్వర్,పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్,జిల్లా నాయకులు ఐత ప్రవీణ్ కుమార్ లుమాట్లాడారు.ఈ నెల 19 వ తేదిన మానుకోటలో జరిగే ఉద్యమకారుల ఆత్మ గౌరవ యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యమకారులపై సీమాంధ్రులు చేసిన దాడిని తిప్పి కొడుతూ తెలంగాణ మానుకోట రాళ్ళ రుచి చూపించిన నాటి తెలంగాణ ఉద్యమకారుల స్ఫూర్తి ని పోరాట పటిమను గుర్తు చేసుకుంటూ అంతా ఐక్యంగా ఆత్మగౌరవం,సంక్షేమం,కోసం మానుకోటకు తరలిరావాలన్నారు.ఈ నెల 19 వ తేదీ ఉదయం 10 గంటలకు అనంతారం వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి మానుకోట లోని అమరవీరుల స్థూపం వరకు పాదయాత్రగా చేరుకొని అమరవీరులకు నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఉద్యమకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తామని,జార్కండ్ తరహాలో పెన్షన్ 25000 వేలు అందజేస్తామని చెప్పిన హామీలను తుచా తప్పకుండ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు బొజ్జ ప్రభాకర్,మాడిశెట్టి లక్ష్మణ్,వన్నాల శ్రీనివాస్, ఆరెల్లి కుమారస్వామి,చిదురాల కేదారి,విలాసారపు వెంకట్,షబ్బీర్,సాయన్న,కన్నం కుమారస్వామి, రమేష్ బానోతు,గోధుమల విక్రమ్,తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి 83వ జయంతి వేడుకలు

**పాలకుర్తి,తెలంగాణ ముచ్చట్లు**

జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి 83వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ" తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జైపాల్ రెడ్డి పాత్ర కీలకమైందని దేశ రాజకీయాల్లో జైపాల్ రెడ్డి ప్రత్యేక పాత్ర పోషించారని అన్నారు. జైపాల్ రెడ్డి ప్రజాసేవా తత్పరత పార్లమెంటరీ నైపుణ్యాన్ని ప్రశంసించారు.వారి ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన విలువలు ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న కీలక నిర్ణయాలను కొనియాడారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్ మహిళా నాయకురాలు బండి పెల్లి మన్నెమ్మ, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్నీఫర్ డాగ్ తో ముమ్మరంగా పోలీస్ తనిఖీలు

- చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదు
- ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్.

**ఏటూరునాగారం, తెలంగాణ ముచ్చట్లు:**

గ్రామీణ అటవీ ప్రాంతాలలోనీ ఏటూరు నాగారం కేంద్రంగా గురు వారం ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్ ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు ములుగు జిల్లా డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడం పోలీసుల లక్ష్యంగా ఏటూరు నాగారం మండల కేంద్రంలో గురు వారం స్థానిక ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ప్రత్యేక శిక్షణ పొందిన స్నీఫర్ డాగ్ తొ బస్టాండు పరిసర ప్రాంతాలలో ఆర్టీసీ ప్రైవేటు వాహనాలు ఆటోలు కార్లు ప్రతి వాహనం ను క్షుణ్ణంగా పరిశీలించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ ప్రత్యేక శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్ హత్యలు దోపిడీల చిక్కుముడులను విప్పడానికి గంజాయి డ్రగ్స్ ను పేలుడు పదార్థాలను పసిగట్టి పట్టించడం జరుగుతుందన్నారు ఇవి మామూలు డాగ్స్ కాదు పోలీసుల అవసరాలకు తగ్గట్టు వీటిని ఉపయోగించడం జరుగుతుందన్నారు. నిత్యం ప్రతిరోజు మండలంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు నిత్యం సిసి కెమెరాల పర్యవేక్షణలో నిఘా ఏర్పాటు చేసి కట్టుదిట్టం చేయడం జరిగిందన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ఎస్పీ ముఖ్య ఉద్దేశమని డ్రగ్స్ ను నిర్మూలించడం లక్ష్యంగా పోలీసుల ముఖ్య లక్ష్యం అన్నారు. గ్రామీణ ప్రాంత యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలుపాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ముత్తుకు బానిస అవుతున్న యువతను కాపాడడంలో ప్రతి ఒక్కరూ గంజాయి లాంటి మత్తు పదార్థాలు నిర్మూలించడంలో భాగస్వాములు కావాలని పోలీసు వారికి సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

## హన్మకొండలో వేల గొంతులు


# లక్ష డప్పుల సన్నాహక భారీ ప్రదర్శన

- ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరిని గుండెల్లో దాచుకుంటాం
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ

**ఎల్కతుర్తి, తెలంగాణ ముచ్చట్లు :**



ఈ నెల 20వ తేదీన హనుమకొండలో భారీ స్థాయిలో నిర్వహించబోతున్న వేల గొంతులు లక్షల డప్పుల సన్నాహక మహా ప్రదర్శనకు ప్రతి గ్రామం నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి వేలాది డప్పులతో విజయవంతం చేయలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈర రమేష్ మాదిగ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గద్దల సుకుమార్ మాదిగ మాట్లాడుతూ, ఎస్సీలలో ఉమ్మడి రిజర్వేషన్ విధానం అమలు కావడం వల్ల ఒక్క మాల కులం మాత్రమే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, కానీ ఎస్సీ వర్గీకరణ అమలు జరిగితే ఎస్సీలలో 59 కులాలు అభివృద్ధి చెందుతారని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు కేవలం ఒక్క మాల కులంలోని స్వార్థపరులే వ్యతిరేకం తప్ప సమాజం మొత్తం అంగీకరిస్తుందని అన్నారు. సమాజంలో అన్ని కులాలు అన్ని వర్గాల ప్రజలు ఎస్సీ వర్గీకరణను కోరుతున్నారని, వారిని దుషించి మాలలు సమాజంలో ఒంటరిగా మిగిలిపోవద్దని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో బూతులు మాట్లాడి, అసభ్య పదజాలంతో దూషించి, అనాగరిక పద్ధతులు అవలంభించి ఎస్సీ వర్గీకరణను బలపరిచే శక్తులను అడ్డుకోలేరని అన్నారు. ఎస్సీ వర్గీకరణను బలపరుస్తున్న డా. పృథ్వీ రాజ్ యాదవ్, విమలక్క, తెలంగాణ విఠల్, ఇస్మాయిల్, దరువు అంజన్న, రేలారే గంగా, నల్ల గొండ గద్దర్ మొదలగు నాయకులను మాదిగ జాతి గుండెల్లో పెట్టుకుంటుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు కాకుండా జరుగుతున్న ఈ ఘోరమైన కుట్రలను ఎదుర్కోవడం కోసమే ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో వేల గొంతులు లక్షల డప్పుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. దాన్ని జయప్రదం చేయడం కోసమే ఈ నెల 20 న హనుమకొండలో వేలాది డప్పులతో సన్నాహక మహా ప్రదర్శన నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాది రిజర్వేషన్ పోరాట సమితి అధినేత మంద కృష్ణ మాదిగ, గౌరవ అతిథులుగా ఎస్టీ,బీసీ, ఓసి, మైనార్టీ,ఎస్సీ కుల సంఘాల నేతలు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి గ్రామం నుండి అన్ని వర్గాల ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు ఈర రమేష్ మాదిగ మండల కార్యదర్శి ఎల్తూరి సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ హనుమకొండ మండల అధ్యక్షులు బొక్క రాజేష్ మాదిగ మండల ప్రధాన కార్యదర్శి సిలువేరు బిక్షపతి మాదిగ డప్పు కళాకారుల సంఘం జిల్లా నాయకులు ఆలువాల ఏళ్ళేశ్ మాదిగ ఎర్ర రాము మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పోగుల రమేష్ మాదిగ వినయ్ కుమార్ మాదిగ మారేపెల్లి అనూరుద్ మాదిగ పోగుల చిరంజీవి మాదిగ సంద్ర పవన్ మాదిగ జూపాక ప్రశాంత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు..



# అయ్యప్ప ఆలయానికి లక్ష విరాళం

- ఆలయ నిర్మాణానికి సహాయం అందించిన కాంగ్రెస్ యువ నాయకులు పోట్రు చక్రి

**కల్లూరు, తెలంగాణ ముచ్చట్లు**

అయ్యప్ప దేవాలయ నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందించమని ఆలయ నిర్మాణ కర్త, పూజారి సత్తెనపల్లి యాదగిరి నాగ బ్రహ్మచారి మండలంలోని యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోట్రు అర్జున్ రావు తనయుడు పోట్రు చక్రి ని కోరగా తక్షణమే స్పందించిన ఆయన ఆలయ నిర్మాణానికి 1,00,116 రూపాయలు విరాళం అందించారు. తల్లాడ మండలం మిట్టపల్లి పంచాయతీ నందు నూతనకల్ గ్రామములో నూతనంగా అయ్యప్ప స్వామి గుడి నిర్మాణానికి తమ వంతు సాయంగా 1,00,116 రూపాయలను విరాళం అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేడు ఏడుపాయల్లో టెండర్ల ఆహ్వానం

**పాపన్నపేట,తెలంగాణ ముచ్చట్లు**



పాపన్నపేట మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల ఆలయంలో నేడు సిల్డ్ టెండర్లు చేపట్టనున్నట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ తెలిపారు మాఘ అమావాస్య,మహా శివరాత్రి జాతర పురస్కరించుకొని తాత్కాలిక విద్యుత్ దీపాలంకరణ, సామాగ్రి సరఫరా, తాత్కాలిక తడకల పందిళ్లు, టెంట్లు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి గల వ్యక్తులు టెండర్లలో పాల్గొనవచ్చు అని తెలిపారు ధారావతు సొమ్ము రూ.20 వేలు చెల్లించాల్సి ఉంటుందని ఏడుపాయల ఆలయ ఈవో చంద్రశేఖర్ తెలిపారు



## సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని

# తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- వైద్యులు నిత్యం రోగులకు అందుబాటులో ఉండాలి
- ప్రతిరోజు సమయపాలన ఖచ్చితంగా పాటించాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**పాలకుర్తి, తెలంగాణ ముచ్చట్లు**

గవర్నమెంట్ ఆసుపత్రుల్లో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వం తగు ఏర్పాట్లు చేసిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో గల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓపీ బ్లాక్ ను పరిశీలించి ఓపీ సేవలను మరింతగా పెంచాలన్నారు. ఓపీ తదితర వివరాల రిజిస్టర్లును తనిఖీ చేసి రిజిస్టర్లను సరైన విధంగా నిర్వహించాలన్నారు. రోగులకు వైద్యులు నర్సులు సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. రోగులకు సక్రమంగా టెస్టులు నిర్వహించాలని చికిత్స మందులు సమయానుగుణంగా ఇవ్వాలని ఆదేశించారు. వైద్యులు నర్సులు సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని ఎలాంటి అలసత్వం వహించరాదని రోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆరోగ్య కేంద్రంలో సరిపడా అన్ని వసతులు వైద్య పరికరాలు ఔషధ నిల్వలు ఉండేలా సరిచూసుకోవాలన్నారు. అదే విధంగా ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్యం గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు వైద్యశాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? వైద్యులు అందుబాటులో ఉంటున్నారా? ఔషధాలు సక్రమంగా అందిస్తున్నారా?అని ఆ రా తీశారు. పౌష్టికాహారాన్ని సేవించాలని మందులు సరిగా వేసుకోవాలని జబ్బుపడితే ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని వెంటనే ఆసుపత్రికి వచ్చి, సరైన టెస్టులు చేయించుకొని రోగానికి తగిన చికిత్స తీసుకోవాలని రోగులకు సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు తహసీల్దార్ శ్రీనివాస్ ఆర్ ఐ రాకేష్ ఇతర సంబంధిత అధికారులు వైద్యులు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కబట్టి ఆటలో ఆణిముత్యాలు

# చెన్నూరు యువకులు

**పాలకుర్తి ,తెలంగాణ ముచ్చట్లు**

వీరంతా గ్రామీణ క్రీడాకారులు కానీ ఆటల్లో మెలికలు నేర్చుకున్న చిచ్చర పిడుగులు ఇష్టమైన కబడ్డీ ఆటలో సాధన చేసి సత్తా చాటుతున్నారు. పాలకుర్తి మండలంలోని చెన్నూరు గ్రామ యువకులు కబడ్డీలో డివిజన్ నియోజకవర్గ జిల్లా స్థాయి పోటీలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఈ మధ్యనే ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ వారోత్సవాలలో పాలకుర్తి లో జరిగిన పోటీలలో ప్రథమ బహుమతి గెలుపొంది సత్తాచాటారు. గురువారం జరిగిన పాలకుర్తి మండలం నారబోయిన గూడెం గ్రామ నల్లిగాని తండా లో నిర్వహించిన పాలకుర్తి నియోజకవర్గ స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలలో చెన్నూరు జట్టు ప్రథమ బహుమతి గెలుపొందారు. కబడ్డీ ఆటతో వరుస విజయాలతో చెన్నూరు గ్రామన్ని జిల్లా రాష్ట్ర స్థాయిలో నిలిపినందుకు ఇలాంటి విజయాలు మరిన్ని సాధించాలని గ్రామ ప్రజలు వీరిని అభినందించారు.

# ఢిల్లీ గడ్డపై ఎల్లబోతారం డప్పుల మోత

- తప్ప కళాకారులకు ఘన సన్మానం

**ఎల్లబోతారం , తెలంగాణ ముచ్చట్లు:**



సైదాపూర్ మండల్ ఎల్లబోతారం గ్రామానికి చెందిన ప్రముఖ డప్పు కళాబృందం ఎన్నో ఏళ్లుగా వివిధ రాష్ట్రాలలో డప్పు ప్రదర్శనలు ఇచ్చి దాదాపు 40 సంవత్సరాల నుండి ఆనాటి ఇందిరాగాంధీ నుండి ఈనాటి నరేంద్రమోడీ వరకు డప్పునృత్యకల తో మేపించి దేశ నలుమూలల ప్రదర్శనలు ఇచ్చిన ఘనత ఎలా పోతారం డప్పు కళాకారులకు ఉన్న సంగతి తెలిసిందే. 2025 సంవత్సరం పొంగల్ ఫెస్టివల్ కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన అనేక రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారుల తమ తమ కలలను భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు మరియు కేంద్ర మంత్రులు ఎంపీల సమక్షంలోకళ ప్రదర్శనలు ఇవ్వడం జరిగినది.అందులో భాగంగా మన తెలంగాణ రాష్ట్రం నుండి ఎలబోతారం గ్రామం నుండి నమిండ్ల బాబు డప్పు కళాబృందం పాల్గొని డప్పు నాట్య కల ప్రదర్శనలు ఇచ్చిరు అనంతరం భారత ప్రధాని నరేంద్ర మోడీగారు డప్పు కళాకారుడు బాబుకు చేతిలో చెయ్ కలుపుతూ తనను తనబృందని అభినందించారు.నేడు స్వరాష్ట్రానికి తిరిగి వచ్చిన నమిండ్ల బాబు మరియు తన బృందం సభ్యులు. నమ్మిన సంపత్, కిరణ్,సమ్మయ్య,హరీష్, తిరుమలేష్, సతీష్, అంజలి, కోమల, ప్రవళిక, కళాకారులందరినీ ఎలా పోతారం గ్రామంలో మాజీ సర్పంచ్ శిరీష ముకుంద రెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రావుల వేణు మారబోయిన వేణు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# కార్మిక సంక్షేమ నిధులను ఎల్ఐసికి అప్పగించడం దారుణం

- బిఎన్ఆర్కెఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామి



**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:** భవన నిర్మాణ రంగాల కార్మికుల సంక్షేమ నిధులను ఎల్ఐసికి అప్పగించడం దారుణమని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామి విమర్శించారు. హన్మకొండలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అసంఘటిత కార్మికుల సంక్షేమ నిధుల దుర్వినియోగం, దళారుల హవా, కార్మికుల కుటుంబాలకు తగిన ఆర్థిక సాయం అందకపోవడం వంటి అనేక అంశాలను పునరుద్ఘాటించారు.

"అసంఘటిత కార్మికులు రాత్రి పగలు కష్టపడి నిర్మాణ రంగానికి ప్రాణం పోస్తున్నారు. వారికోసం సృష్టించిన సంక్షేమ నిధులను ఇతర శాఖలకు మళ్లించడం, అసలు లబ్ధిదారులకు అందకపోవడం పట్ల నిర్లక్ష్యం కలిగించడం చాలా గోచర్యం. గత పదేళ్లలో నిజమైన కార్మికులకు ఈ నిధులు అందిన సందర్భాలు చాలా తక్కువ," అని నల్ల స్వామి పేర్కొన్నారు.

**కరోనా కాలంలో నిర్లక్ష్యం**

కరోనా కాలంలో అసంఘటిత కార్మికులు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొన్నప్పటికీ, కార్మిక సంక్షేమ నిధులను సరైన విధంగా ఉపయోగించకపోవడం దారుణమని ఆయన అన్నారు. "లాక్‌డౌన్ సమయంలో అసలు లబ్ధిదారులు లేని వారికి సంక్షేమ నిధులు మంజూరు చేసి, నిజమైన కార్మికులను విస్మరించడం అన్యాయమైంది. నిధులు ఉన్నా, కార్మిక కుటుంబాలకు కనీస సౌకర్యాలు అందించలేకపోయారు," అని ఆయన ఆరోపించారు.

**దళారుల హవా, అక్రమాలు**

దళారుల ద్వారా నిధుల దుర్వినియోగం జరుగుతోందని నల్ల స్వామి ఆందోళన వ్యక్తం చేశారు. "పొద్దంతా ఎండనక వాననక కష్టపడే కార్మికులకు లేబర్ కార్డులు లేకపోతే, వారికి అవసరమైన లబ్ధులు ఎలా అందుతాయి? ఆర్థికశక్తి ఉన్న, కార్మిక రంగానికి సంబంధం లేని వారికి లేబర్ కార్డులు ఇవ్వడం తక్షణమే ఆపాలి," అని ఆయన డిమాండ్ చేశారు.

**ఎల్ఐసికి అప్పగింత దారుణం**

"కార్మిక సంక్షేమ నిధులను ఎల్ఐసికి అప్పగించడం అనేది పేద కార్మిక కుటుంబాలపై తీరని అన్యాయం. అధికారులు తమ బాధ్యతలను మరచి ఇతరుల చేతుల్లో అప్పగించడం దారుణం," అని నల్ల స్వామి అభిప్రాయపడ్డారు.

**అధికారులపై తీవ్ర విమర్శలు**

**కార్మిక సంక్షేమ బోర్డు డైరెక్టర్లు, అధికారులు కార్మికుల సంక్షేమంపై కఠిన చర్యలు తీసుకోకపోతే పెద్ద పోరాటానికి సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. "నిజమైన కార్మికులకు న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది. కార్మిక సంక్షేమం అధికారుల ప్రాథమిక బాధ్యత కావాలని గుర్తించాలని కోరుతున్నాం," అని నల్ల స్వామి స్పష్టం చేశారు.**



## జయరామ్ పై దాడికి ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదు

**మంచిర్యాల ,తెలంగాణ ముచ్చట్లు**

మంచిర్యాలలో ఎక్కడ గొడవ జరిగినా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కు అంట కట్టడం విపక్షాల కు రివాజుగా మారిందని కాంగ్రెస్ నేతలు అన్నారు. గురువారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ రావు, కౌన్సిలర్ గాజుల ముఖేష్ గౌడ్, మిట్టపల్లి లక్ష్మి పై డీసీపీ భాస్కర్ కు ఫిర్యాదు చేశారు. మిట్టపల్లి జయరామ్ రావుపై దాడి ఘటనను ఎమ్మెల్యేపై రుద్దేందుకు వారు ప్రయత్నం చేస్తున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి ఆరోపించారు. వ్యక్తిగత గొడవలు, భూతగాదాలను ఎమ్మెల్యే కనుసన్నల్లో జరుగుతున్నాయని అభియోగించడం శోచనీయమని అన్నారు. జయరామ్ పై దాడికి ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. జయరామ్ రావుపై ఉదయం దాడి జరిగితే రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యేను ప్రజల్లో పలుచన చేయడానికి బీజేపీ, బీఆరెస్ రెండు విపక్షాలు సంయుక్తంగా కుట్ర పన్నాయని ధ్వజమెత్తారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలని ఉబలాట పడిన రఘునాథ్ రావుకు టికెట్ రాకపోవడంతో మతిభ్రమించి ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు. ఎమ్మెల్యే కాంగ్రెస్ శ్రేణులను క్రమ శిక్షణలో ఉంచుతున్నారని శ్రేణులు గీత దాటే విధంగా ప్రేరేపితం చేయవద్దని కోరారు. చట్టం తన పని చేసుకుపోతుందని తప్పు చేసే వారికి శిక్ష పడుతుందని అన్నారు.



## పథకాల ఎంపిక కు సర్వే ను శర వేగంగా పూర్తి చేయాలి

- ఎంపిక పై అభ్యంతరాలు ఉంటే గ్రామ సభల ద్వారా తెలపండి.
- జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ

**నేలకొండపల్లి, తెలంగాణ ముచ్చట్లు**

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పథకాల కోసం లబ్దిదారుల ఎంపిక గ్రామ సభల ద్వారా అమోదం పొందాల్సిందేనని జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం, కొత్తకొత్తూరు, బోదులబండ గ్రామాలలో జరుగుతున్న క్షేత్ర స్థాయి సర్వే ను గురువారం పరిశీలించారు. స్వయంగా ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరించారు. అదే విధంగా పొలాలకు వెళ్లి సర్వే తీరు ను పర్యవేక్షించారు. సర్వేలో తీసుకుంటున్న అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... ప్రభుత్వం ప్రకటించిన పథకాల కోసం జరుగుతున్న సర్వే ఈ నెల 19 నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. 20 వ తేది . నుంచి గ్రామ సభలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. సర్వే లో ఎంపీక చేసిన వారి జాబితా ను గ్రామ సభలో వివరిస్తారని తెలిపారు. అయితే ఏమైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ సభ దృష్టికి తీసుకెళ్లవచ్చునని అన్నారు. సర్వేను పకడ్బందీగా చేపడుతున్నట్లు తెలిపారు. సర్వే బృందాలు నిర్లక్ష్యం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ కె.రవి బాబు, నేలకొండపల్లి తహశీల్దార్ జె. మాణిక్యరావు ,ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ. మండల రెవిన్యూఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూధనరావు, ఏఈవో అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## మీనాక్షి పత్తి మిల్లులో భారీ అగ్ని ప్రమాదం

**కాటారం,తెలంగాణ ముచ్చట్లు:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని మీనాక్షి పత్తి మిల్లులో గురువారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ప్రస్తుతం మిల్లులో సుమారు 2వేల క్వింటాళ్ల పత్తి ఉందని చెబుతున్నారు. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలు ఆర్పారు. రూ.కోటి మేర నష్టం జరిగినట్లు మిల్లు యాజమాన్యం తెలిపింది.



## సాగుకు యంత్ర తంత్రమేదీ?

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

వ్యవసాయాన్ని నవీకరించడం, ఉత్పాదకతను, రైతుల ఆదాయాన్ని పెంచడంలో కీలకపాత్ర పోషించే యాంత్రీకరణలో భారత్ వెనుకబాటులో ఉందని ఆల్ ఇండియా కోఆర్డినేటెడ్ రీసెర్చ్ ప్రాజెక్టు (ఏఐసీఆర్‌పీ) వెల్లడించింది. ప్రపంచదేశాలు పురోగమిస్తుండగా అదే దారిలో భారత్ నడవాలని 2047 నాటికి 75 శాతం వ్యవసాయ యాంత్రీకరణ సాధించాలని సూచించింది. దేశంలో దీనిని పెంపొందించేందుకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమశాఖ ఏఐసీఆర్‌పీని ఏర్పాటు చేసింది. ఇది భోపాల్‌లోని కేంద్రీయ వ్యవసాయ ఇంజినీరింగ్ సంస్థతో కలిసి యాంత్రీకరణ స్థితిగతులపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక రూపొందించి కేంద్రానికి సమర్పించింది. జీడీపీలో వ్యవసాయం 19 శాతం వాటాను కలిగి ఉందని, వ్యవసాయం అభివృద్ధి చెందుతున్నప్పటికీ, ఎద్దుల బండ్లు, చేతి నాగలి, చేతి కోత వంటి సాధనాలు ఇప్పటికీ వాడకంలోనే ఉన్నాయని పేర్కొంది. భూకమతాలు ఛిన్నాభిన్నం కావడం, ప్రాంతీయ అసమానతలు, విద్యుత్ సరఫరా సమస్యలు, అస్థిర వాతావరణ పరిస్థితులు, యంత్రాల ధరలు ఎక్కువగా ఉండడం, నిర్వహణ పరమైన సమస్యల వంటివి భారత్‌లో వ్యవసాయ యాంత్రీకరణకు అవరోధంగా ఉన్నాయని వివరించింది.





## శిరిడీ యాత్రలో ముంచెత్తుకొచ్చిన రోడ్డు ప్రమాదం

**ఒకే కుటుంబంలో నలుగురు మృతి**

**ఇంటర్నెట్ డెస్క్, తెలంగాణ ముచ్చట్లు:**

మహారాష్ట్రలోని నాసిక్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌లో నివాసముంటున్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు మృతి చెందారు. ఈ ఘటనలో మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. యాదాద్రి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడపకు చెందిన శమిషెట్టి కృష్ణమూర్తి హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు.

**మొక్కు తీర్చుకోవడానికి వెళ్లి :** సోమవారం తన కుమార్తె, కుమారుడుతో పాటుగా కుటుంబ సభ్యులందరు 14 మందితో కలిసి మొక్కు తీర్చుకునేందుకు మహారాష్ట్రలోని శిరిడీకి సోమవారం (జనవరి 13) రాత్రి వెళ్లారు. మంగళవారం శిరిడీలో సాయిబాబా దర్శనం అనంతరం చుట్టుపక్కల దేవాలయాలను దర్శించుకునేందుకు అక్కడే ఓ తుఫాన్ వాహనాన్ని అద్దెకు తీసుకొని బయలుదేరారు.

**ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీ :** నాసిక్ వెళ్లే క్రమంలో శిరిడీ, ఔరంగాబాద్ మధ్యలో రాత్రి సుమారు 9 గంటల సమయంలో ఎదురుగా ఉన్న ఓ వాహనాన్ని ఓవర్ టేక్ చేసే క్రమంలో అదుపు తప్పి ముందు వెళుతున్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీ కొనడంతో కొండగడపకు చెందిన శామిషెట్టి ప్రేమలత (55), కుమార్తె తొలుపునూరి ప్రసన్న (42), ఆమె కుమారుడు తొలుపునూరి అక్షిత్(20)తో పాటు కృష్ణమూర్తి మనవడు 6 నెలల శమిషెట్టి వైద్విత్ అక్కడికక్కడే మృతి చెందారు.

**గ్రామంలో విషాద ఛాయలు :** మృతదేహాలను స్థానికంగా అక్కడే ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ కృష్ణమూర్తి, ఆయన కుమారుడు వెంకన్న, అల్లుడు శ్రీనివాస్, కూతురి కుమార్తె శరణ్య ఔరంగాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఒకేసారి మృత్యువాత పడడంతో కొండగడప గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. శమిషెట్టి కృష్ణమూర్తి వ్యాపార రీత్యా గత 12 ఏళ్లుగా హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నట్లు గ్రామస్థులు తెలిపారు.





## భద్రతా నియమాలను పాటించాలి

**ముదిగొండ తెలంగాణ ముచ్చట్లు**

మండల కేంద్రంలోని భద్రతా నియమాల గురించి సబ్ ఇన్స్పెక్టర్ డి అనంతరాములు ఈ విధంగా సూచనలు తెలియపరిచారు, ప్రతి వాహనదారుడు భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు అని తెలిపారు.రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ముదిగొండ ప్రధాన సెంటర్ లో వాహన దారులకు అవగహన కార్యక్రమం జరుపబడినది. వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని,ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. హెల్మెట్ ధరించిన వాహనదారులని పోలీస్ సిబ్బంది అభినందించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ఎస్డి అబ్దుల్ ఖలీక్, సూర్యనారాయణ సిబ్బంది లక్ష్మణ్ నాయక్, గోపి, రాజు,చిన్నా తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ తెలంగాణ ముచ్చట్లు**

ప్రభుత్వ పథకాల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం ఆసిఫాబాద్ మండలంలోని అంకుసాపూర్ గ్రామంలో చేపడుతున్న రైతు భరోసా రేషన్ కార్డులు ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే సిబ్బంది సర్వేను పారదర్శకంగా చేపట్టాలన్నారు. రైతు భరోసా పథకంలో భాగంగా సాగుకు యోగ్యం లేని భూముల వివరాలు నమోదు చేయకూడదన్నారు. వివిధ పనుల పై ప్రభుత్వము చేపట్టిన భూసేకరణ కింద తీసుకున్న భూముల కు రైతు భరోసా ఇవ్వకూడదన్నారు. రాళ్లు ,గుట్టలు గల భూములను పరిశీలించాలని సూచించారు. రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న వారి ఇంటింటికి వెళ్లి కుటుంబ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో అన్హారులకు ప్రభుత్వ పథకాలు అమలు కాకుండా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని వ్యవసాయ కూలీలు నిరుపేదలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2023 24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులపాటు పనిచేసిన కుటుంబాలను గుర్తించి జాబితాను రూపొందించి గ్రామ సభలలో ప్రవేశపెట్టాలన్నారు. నిర్ణయిత గడువులోగా సర్వేను పూర్తి చేయాలన్నారు. అనంతరం ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సందీప్ నగర్ లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రోహిత్ కుమార్ ,ఎంపీడీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ భుజంగరావు సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఒబామా దంపతులు విడాకులు తీసుకోనున్నారా?

**ఇంటర్నెట్ డెస్క్, తెలంగాణ ముచ్చట్లు:**

అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా దంపతులకు సంబంధించిన వార్త ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కుటుంబ జీవితానికీ సమప్రాధాన్యమిస్తూ మోస్ట్ పాపులర్ కపుల్‌గా గుర్తింపు తెచ్చుకుని ఎంతో అన్యోన్యంగా ఉండే ఒబామా దంపతులు త్వరలో విడాకులు తీసుకోకున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. అమెరికా కొత్త అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ఒబామా హాజరుకానుండగా ఆయన సతీమణి, మాజీ ప్రథమ మహిళ మిచెల్ ఒబామా దూరంగా ఉంటారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ క్రమంలోనే ఒబామా దంపతుల మధ్య మనస్పర్థలు ఉన్నాయని, అందువల్లే ఆ కార్యక్రమానికి మిచెల్ ఒబామా హాజరు కావడం లేదని ఊహాగానాలు ఇప్పుడు జోరందుకున్నాయి. ఇటీవల జరిగిన అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ అంత్యక్రియల కార్యక్రమానికి ఒబామా రాగా, మిచెల్ మాత్రం హాజరుకాలేదు. దీంతో ఒబామా దంపతులు విడాకులు తీసుకునేందుకు నిర్ణయించుకున్నట్లు సోషల్ మీడియాలో వదంతులు వస్తున్నాయి. అయితే 2000లోనే బరాక్ ఒబామాకు తాను విడాకులు ఇవ్వాలని అనుకున్నట్లు 2012లో విడుదలైన ఓ పుస్తకంలో మిచెల్ పేర్కొన్నారు. కాగా, మిచెల్, ఒబామాది ప్రేమ వివాహం. ఒబామా హార్వర్డ్ లా స్కూల్‌లో సమ్మర్ ఇంటర్న్‌గా చేరిన సమయంలో మిచెల్‌ను చూసి పెళ్లంటూ చేసుకుంటే ఆ అమ్మాయినే చేసుకోవాలని నిర్ణయించుకున్నారట. మిచెల్‌కు కూడా ఒబామాపై ఇష్టమున్నా తన మనసులోనే దాచుకుందే తప్ప బయటికి చెప్పలేదు. తొలి డేట్‌లో భాగంగా సినిమాకు వెళ్లిన ఈ జంట మధ్య అన్యోన్యత రోజురోజుకీ పెరుగుతూ వచ్చింది. అదే సమయంలో మిచెల్ మనసులో తనపై ఉన్న ఫీలింగ్ ఏంటో తెలుసుకోవాలనుకున్న ఒబామా, ఇద్దరూ తరచూ వెళ్లే రెస్టారంట్‌లో ప్రత్యేక సర్‌ప్రైజ్ ఏర్పాటు చేశారు. డెజర్ట్ ట్రేలో ఉంగరాన్ని ఉంచి ప్రేమ ప్రతిపాదన చేశారు. అలా మిచెల్ వెంటనే ఓకే చెప్పగా 1991లో నిశ్చితార్థం చేసుకుంది ఆ





జంట. 1992లో పెళి చేసుకుంది. ఒబామా మిచెల్ వివాహ బంధానికి గుర్తుగా సాషా, మలియా అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. 2009లో బరాక్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. కాగా తమ వైవాహిక బంధంలో చిన్న చిన్న మనస్పర్థలు వచ్చాయని, వాటిని పరిష్కరించేందుకు తాము కౌన్సెలింగ్ తీసుకున్నట్లు ఆ మధ్య మిచెల్ ఓ ఇంటర్వ్యూలో కూడా చెప్పారు.



# కాపాడిన వారికి రుణపడి ఉంటాను ప్రియాంక చోప్రా

ప్రపంచ దేశాల్లో ఏ దేశానికి సమస్య వచ్చినా వెంటనే స్పందించి తమకు సాధ్యం అయినంత వరకు సాయం చేయడం లేదా అండగా నిలిచే దేశం అమెరికా. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన దేశంగా పేరున్న అమెరికా ఇప్పుడు అత్యంత దారుణమైన పరిస్థితులను ఎదుర్కొంటోంది. లాస్ ఏంజెలెస్ మొత్తం కార్చిచ్చుకు బూడిద అవుతుంది. లక్షల ఇల్లు ఇప్పటికే కాలి బూడిద అయ్యాయి. హాలీవుడ్ ప్రముఖుల ఇల్లు కనీసం ఆనవాళ్లు లేకుండా పోయాయి. గత వారం పది రోజులుగా మంటలు చెలరేగుతూనే ఉన్నాయి. మంటలకు తోడు విపరీతమైన గాలుల వల్ల మరింతగా నష్టం జరుగుతుంది.అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆస్కార్ అవార్డ్ వేడుకలు లాస్ ఏంజెలెస్‌లో జరుగుతాయి. ఈసారి కార్చిచ్చు వల్ల ఆస్కార్ అవార్డు వేడుక రద్దు అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే లక్షల కోట్ల ఆస్తి నష్టం జరిగింది. ప్రపంచంలోనే అతి పెద్ద విపత్తుగా ఈ కార్చిచ్చు నష్టంను లెక్కలు వేస్తున్నారు. హాలీవుడ్‌కి చెందిన ఎంతో మంది నటీనటులు, సాంకేతిక నిపుణులు, అంతర్జాతీయ స్థాయి కళాకారులకు చెందిన వందలాది ఇల్లులు కార్చిచ్చులో కాలి బూడిద అయ్యాయి. ఇండియన్ నటి ప్రియాంక చోప్రా సైతం కార్చిచ్చు వల్ల చాలా నష్టపోయింది.సోషల్ మీడియా ద్వారా ఆమె స్పందించింది. తమ కుటుంబం ఎంత బాధ పడుతుందో మాటల్లో చెప్పలేను. ఈ కార్చిచ్చు నుంచి మేము బయట పడటంకు సహాయం చేసిన వారికి రుణపడి ఉంటాను. ఈ విపత్కర పరిస్థితుల్లో అగ్నిమాపక సిబ్బంది చేస్తున్న ఫైటింగ్‌ను ఎంత ప్రశంసించినా తక్కువే అవుతుంది. ఫైర్ ఫైటర్స్, వాలంటీర్లు, ప్రభుత్వ యంత్రాంగం తమ ప్రాణాలను సైతం లక్ష్యపెట్టకుండా మంటలను ఆర్పేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సమయంలో మీరు చేస్తున్న యుద్ధం గొప్పది. మీరు అసలైన హీరోలు. మీకు ప్రతి ఒక్కరి నుంచి కృతజ్ఞతలు అంటూ ప్రియాంక చోప్రా ట్వీట్ చేసింది.



## సంక్రాంతికి వస్తున్నాం: హౌస్ ఫుల్స్ తో ఊహించని బజ్

విక్టరీ వెంకటేష్ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన "సంక్రాంతికి వస్తున్నాం" సినిమా విడుదల తర్వాత మంచి స్పందనతో దూసుకుపోతుంది. సంక్రాంతి ఆడియెన్స్‌ను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ఈ సినిమా, పండుగ వేళ తెలుగు రాష్ట్రాల్లో భారీ కలెక్షన్లతో పాటు భారీ హిస్టీరియాను సృష్టిస్తోంది. మూడో రోజు సాయంత్రం, రాత్రి షోలు నైజాం ఆంధ్రప్రదేశ్‌లో మరింత హడావుడిగా ఫుల్ అవ్వడం విశేషం. రెండవ రోజు కంటే మూడవ రోజు ఎక్కువ స్థాయిలో రెస్పాన్స్ రావడం విశేషం.నైజాంలోనే సినిమాకు అద్భుతమైన రెస్పాన్స్ దక్కింది. హైదరాబాద్‌లో 215 షోల్లో 260 దాటి హౌస్‌ఫుల్ కావడం చూస్తే నైజాంలో "సంక్రాంతికి వస్తున్నాం" మూడో రోజు హిస్టరీ సృష్టించిందనే చెప్పాలి. వరంగల్‌లో 15/15, నిజామాబాద్‌లో 7/7, కరీంనగర్‌లో 6/6 షోలు పక్కా హౌస్‌ఫుల్ అయ్యాయి. కోడద, ఖమ్మం, సూర్యాపేట వంటి చిన్న పట్టణాల్లో కూడా 100% ఆక్యుపెన్సీ రేటు సినిమా పట్ల ప్రేక్షకుల ఆసక్తిని చూపుతోంది. మొత్తంగా నైజాంలో 260 షోలు 305లో పూర్తిగా భర్తీ కావడం సినిమాకు మంచి పాజిటివ్ బజ్ ఉందని నిరూపిస్తోంది.

ఆంధ్రప్రదేశ్‌లో కూడా మూడో రోజు సాయంత్రం, రాత్రి షోలు పండగ వాతావరణాన్ని తెచ్చాయి. విజయవాడలో 53/53, విశాఖపట్నంలో 48/49 షోలకు ప్రేక్షకులు పూనకాలు తెచ్చారు. గుంటూరు, కడప, కర్నూల్, తిరుపతి, ఒంగోలు వంటి ప్రాంతాల్లో కూడా 100% ఆక్యుపెన్సీ రేటుతో సినిమా హవాను కొనసాగిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 207/217 షోలకు హౌస్‌ఫుల్ అయ్యి "సంక్రాంతికి వస్తున్నాం" సినిమాపై అభిమానుల స్పందన ఎంతగానో ఉందని రుజువైంది. విక్టరీ వెంకటేష్ తన ఎనర్జీ, టైమింగ్‌తో ప్రేక్షకులను మెప్పించడంలో మరోసారి విజయవంతమయ్యారు. అనిల్ రావిపూడి కామెడి మేకింగ్ ఫ్యామిలీ డ్రామా కంటెంట్‌ను హైలెట్ చేస్తూ, ఈ సినిమా మాస్ ఆడియెన్స్‌ను ప్రభావితం చేయగలిగింది. సంక్రాంతి పండుగ సందర్భంగా వచ్చిన ఈ సినిమా కుటుంబ ప్రేక్షకులకు పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా నిలిచింది.





## టీమ్ఇండియా బ్యాటింగ్ కోచ్‌గా సితాన్షు

గావస్కర్ సిరీస్‌లో భారత క్రికెట్ జట్టు వైఫల్యం తీవ్ర చర్చనీయాంశంగా మారిన తరుణంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. టీమ్ఇండియా బ్యాటింగ్ కోచ్‌గా సితాన్షు  కోటక్‌ను బీసీసీఐ గురువారం నియమించింది. త్వరలో ఇంగ్లాండ్‌తో పరిమిత ఓవర్ల సిరీస్, ఫిబ్రవరిలో ఛాంపియన్స్ ట్రోఫీ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. 52 ఏళ్ల సితాన్షు  సుదీర్ఘ కాలంగా జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) లో బ్యాటింగ్ కోచ్‌గా పనిచేస్తున్నాడు. గత కొన్నేళ్లలో భారత సీనియర్, ‘ఎ’ జట్ల పర్యటనల్లో కోచ్‌గానూ బాధ్యతలు నిర్వర్తించాడు. గతేడాది ఐర్లాండ్ పర్యటనలో టీమ్ఇండియా ప్రధాన కోచ్‌గానూ వ్యవహరించాడు. ఈ సౌరాష్ట్ర మాజీ బ్యాటర్ 130 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో 8 వేలకు పైగా పరుగులు సాధించాడు. ఇందులో 15 శతకాలున్నాయి.ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనలో భారత జట్టు బ్యాటింగ్‌లో తీవ్రంగా నిరాశపరిచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జట్టు సహాయ కోచ్ అభిషేక్ నాయర్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. బ్యాటర్ల టెక్నిక్ వైఫల్యం పట్ల సహాయక కోచ్‌లు జవాబుదారీతనంతో ఉండాలంటూ వాళ్ల పాత్రను దిగ్గజం గావస్కర్ ప్రశ్నించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు బ్యాటింగ్ కోచ్‌గా సితాన్షు ను ఎంపిక చేయడంతో అభిషేక్ నాయర్ భవితవ్యంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గంభీర్ ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత అభిషేక్ నాయర్ (బ్యాటింగ్), డస్కాటె (ఫీల్డింగ్), మోర్నీ మోర్కెల్ (బౌలింగ్)లను తన సహాయక బృందంలో చేర్చుకున్న విషయం తెలిసిందే. “అభిషేక్ నాయర్ అనుభవం ఆటగాళ్లకు ఉపయోగపడటం లేదన్నది స్పష్టం. సితాన్షు  సుదీర్ఘ కాలంగా స్పెషలిస్ట్ బ్యాటింగ్ కోచ్‌గా కొనసాగుతున్నాడు. ఆటగాళ్ల నమ్మకాన్ని పొందాడు. అతను భారత్-ఎ జట్టు బాధ్యతలు చూసుకునేవాడు. సితాన్షు  లెవల్ 3 కోచ్. గతంలో వీవీఎస్ లక్ష్మణ్‌కు సహాయ కోచ్‌గా ఉన్నాడు. గతేడాది ఐర్లాండ్ పర్యటనలో జట్టుకు ప్రధాన కోచ్‌గా వ్యవహరించాడు. అతను ఎన్‌సీఏ సిబ్బందిలో భాగం కాబట్టి ఎక్కడైనా నియమించొచ్చు” అని ఓ బీసీసీఐ సీనియర్ ప్రతినిధి చెప్పాడు. ఈ నెల 22న ఇంగ్లాండ్‌తో పరిమిత ఓవర్ల సిరీస్ ఆరంభమవుతుంది.



## డబ్ల్యూపీఎల్ 2025కు రంగం సిద్ధం

ఐపీఎల్ కంటే ముందే క్రికెట్ లవర్స్‌కు వినోదం పంచేందుకు డబ్ల్యూపీఎల్ సిద్ధం కానుంది. 2025 మహిళల ప్రీమియర్ లీగ్‌కు సంబంధించిన షెడ్యూల్ రిలీజైంది. ఫిబ్రవరి 14న ఈ టోర్నీ ప్రారంభం కానుంది. మార్చి 15న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఓపెనింగ్ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్‌తో ఢీ కొట్టనుంది.ఈ టోర్నీకి నాలుగు నగరాలు వేదిక కానున్నాయి. ముంబయి, బెంగళూరు, వడోదర, లఖ్‌నవూ స్టేడియాల్లో మొత్తం 22 మ్యాచ్‌లు జరగనున్నాయి. అత్యధికంగా బెంగళూరు 8 మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఇక ఫైనల్ మ్యాచ్‌కు ముంబయి వేదిక కానుంది. అన్ని మ్యాచ్‌లు రాత్రి 7.30 గంటలకు ప్రారంభం అవుతాయి.కాగా, ఫిబ్రవరి 14న మ్యాచ్ ప్రారంభానికి ముందు ఓపెనింగ్ సెర్మనీ జరగనుంది. ఈ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నారు. బాలీవుడ్‌కు సంబంధించిన సెలబ్రిటీలు ఓపెనింగ్ సెర్మనీలో పాల్గొని సందడి చేయనున్నారు. టైటిల్ కోసం మొత్తం 5 జట్లు టోర్నమెంట్‌లో పోటీపడనున్నాయి.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2013/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in